Reg. No. 1118

విడిపత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Monday, 17-5-43 No. 38

యూక్రేనులో సోవియటు సేన విజృంభణ

మాస్కో, మే 16:—

రష్యనుసేనలు పెద్దయుద్ధములకు ఆయత్తమగుచున్నారు. డానెజునదిని రష్యను సేనలు దాటిపోయినవి.

లిసిచాంస్కువద్ద కొన్ని ముఖ్యమైన స్థానములను రష్యనులు పట్టుకొనిరి.

యూక్రేనులో రష్యనులు తీవ్రంగా విజృంభించిరి. ఈ యేడు వసంతఋతువు ఆరంభమైన తర్వాత రష్యనులీప్రాంతంలో విజృంభియట కిదియే మొదటి పర్యాయం. ఇంతకుముందు రష్యనులు గోల్పోయిన స్థావరములను తిరిగి తీసికొనుటకై విజృంభించిరి.

జర్మనుసేనను ఒకచోట చిక్కులపాలు చేసి రష్యనులు నొక్కివేయగల్గిరి. ఉభయ సేనలు కలియబడి పోరాడెను. చివరకు జర్మనులు వెనుకకు పారిపోయిరి. ఈపోరాటంలో 200 మంది జర్మను సైనికులు మరణించిరి.

డానెజు అవలి ఒడ్డున రష్యను స్థావరము

డానెజునదికి ఆవలియొడ్డున (అనగా జర్మనులున్న వైపున) రష్యనులకు స్థావరం దొరికింది. అటుపిమ్మట రెండు పర్వతప్రాంతములను పట్టుకొనుటకై రష్యనులు పోరాటం సాగించిరి. ఇప్పటి పరిస్థితి నిబట్టి డానెజునదికి ఆవలియొడ్డున వీలైన రేవు స్థలాన్ని రష్యనులు ఆక్రమించుకొని యున్నారు. ఈ ప్రదేశం రష్యనుల చేతిలో ఉండుటవల్ల రష్యనులు డాన్బాసు ప్రాంతమునుమీదను దండయాత్ర సాగింపగలరు. డాన్బాసు ప్రాంతమంతయును ఫ్యాక్టరీలు గల ప్రాంతము.

క్యూబాను లో

క్యూబానులో ఇటీవల కొలది దినముల నుండియు యుద్ధం మందగించింది కాని చేదు తిరిగి తీవ్రపోరాటం సాగినది. కాని చిన్న పటాలములే అక్కడక్కడ అనుకూలమైన గట్టులకొరకును మెట్టలకొరకును, రస్తాల నాక్రమించుటకొరకును పోరాడుచున్నవి.

నొవోరోసిస్కుకు యీశాన్యంగా రష్యను ఫిరంగులు మ్రోసుచునే యున్నవి.

నొవోరోసిస్కు

నొవోరోసిస్కుయొక్క పరిసర దుర్గ బలయుతములమీద ఫిరంగిగుండ్ల వర్షము నిరంతరం జరుగుచున్నవి. ఇజ్యూముకు దక్షిణంగా 89 జర్మనులను 5 రోజులలో రష్యనులు చంపిరి.

నొవోరోసిస్కుకు యీశాన్యంగా క్యూబానులోయలో జర్మను తాలూకు 40 బారకీచులను, ఫిరంగిగుండ్లను రష్యనులు ఫిరంగులను కాల్చి నాశనంచేసిరి. ఒకచోట 80 జర్మనుసైనికులను చంపిరి. 2 మరఫిరంగులను పట్టుకొనిరి.

లెనిన్గ్రాడు రంగం

లెనిన్గ్రాడు రంగములో వాల్కోవద్ద రష్యనులు జర్మనులు ఫిరంగియుద్ధంచేసిరి.

జర్మని బేషరతుగ లొంగవలెను

ఫ్రాంకో రాజీప్రయత్నాలు నిరుపయోగమైనవి

జర్మనులకు అమెరికా యుద్ధప్రచురణ శాఖాధికారి హెచ్చరిక

వాషింగటన్, మే 16: —

అమెరికా సం॥ రా॥ముల యుద్ధప్రచార కార్యాలయ డైరెక్టరు ఎల్మరు డేవిస్ గారు నేడిట్లు చెప్పిరి:—

తమ రాజకీయ వేత్తలు, ప్రచారకులు యేదోవిధముగా రాజీపడి సంధి చేసుకొందురని జర్మనీ నాయకులలో కొందరు ఆశించుచుండవచ్చును. ఇట్టి సంధి జరుగుచో వారికి అపరిమితమైన సంతోషము కలుగును. కాని యిట్టి రాజీగాని, సంధిగాని యెంతమాత్రము పొసగదు.

మిత్రభేదవిధానం

ఇప్పటివలెనే ముందుగూడ మిత్రమండలివారిలో విభేదములు కలిగించుటకు జర్మనీవారు ప్రయత్నింతురు. తమ బలముల నన్నిటిని రష్యాపై కేంద్రీకరింప వీలగుటకు గాను తమ నాయకులు బ్రిటను అమెరికాలతో రాజీపడగలగుదురని జర్మనీలో ప్రచారము జరుగుచున్నది. తమ బలముల నన్నిటిని మనపై కేంద్రీకరింప గలుగుటకు గాను రష్యాతో రాజీపడెదరని మన దేశములో ప్రచారము జరుగుచున్నది. రష్యాతో తాము సంధి చేసికొనుట మనకిష్టములేనిదో మనమే మొదట తమతో సంధి చేసికొనుట ఉత్తమమని తెలియజేయుటకు గాను వారి ప్రచారము గావించుచున్నారు. ఈప్రచారమువల్ల ఏదేశములోను నాయకు లెవ్వరూ మోసపోలేదు.

జనరల్ ఫ్రాంకో సూచన

ఈవారము స్పెయినునియంత జనరల్ ఫ్రాంకో యిట్టిసూచన యొకటి గావించియుండెను. ప్రజాయత్త రాజ్యములు తాముచేసిన తప్పిదముల ఫలముల ననుభవింపగలరని గత ఎండకాలములో జనరల్ ఫ్రాంకో చెప్పియుండెను. అక్షరాజ్యములు గెలుచుననిగూడ ఆయన చెప్పెను. ట్యూనిస్, బిజర్టాలు పడిపోయిన రెండురోజుల యనంతరము ఏపక్షము జయింపజాలదనియు, కనుకనము సంధిచేసికొనుట సమంజసమనియు ఫ్రాంకో హితాత్తుగా కనుగొనెను. ఇప్పుడు రాజీజరుగుట ఫ్రాంకోప్రభుత్వమునకు క్షేమము. కనుక ఆయన రాజీ చేయగోరుచున్నాడు. ఈ ఉపన్యాసము ఫ్రాంకోభావములను తెలిపినను అన్యులభావములను తెలిపినను వాషింగ్టనులో మాత్రము దానిని వెన్వరు పరిగణింపలేదు. పరతులేమియు లేకుండ శత్రువు లొంగిపోవునట్లు చేయుటయే అమెరికా, బ్రిటను, రష్యాల దృఢసంకల్పమని అందరు చెప్పిరి.

జర్మనీవారికి హెచ్చరిక

ఇప్పటినుండియు ఫిరంగిదళముల యందలి ప్రతి జర్మనుసైనికుని మేము గుర్తుపెట్టుకొని తగురీతిగా శిక్షించెదము. ఇతర దేశములను కొల్లగొట్టుచున్న వారిని ఇతరుల యిండ్లను తగులబెట్టుచున్నవారిని పిల్లల ఆహారమును దొంగిలించుచున్నవారిని గుర్తుపెట్టుకొని తగురీతిగా శిక్షించెదము. తమ యజమానిని బందెను సెప్పుడు వదలిపెట్టిపోవునో అప్పుడు వారిపనిగూడ యైపోవును. తగిన శిక్ష వారికి లభించును. ఇట్టి శిక్షనుండి తప్పించుకొనగోరు వారందరు సరిగా ప్రవర్తింతురు గాక! ఈ విషయము జపానువారికిగూడ వర్తించును.

మిత్రరాజ్యాల ఆసియా దండయాత్ర

రూజువెల్టు సంకల్పము

చంకింగ, మే 16:—

ట్యూనీసియాలో మిత్రమండలి జయించినందుకు అభినందించుచు చాంకైషేకు పంపిన అభినందన సందేశమునకు ప్రత్యుత్తరముగా చాంకైషేకుగారికి రూజువెల్టుగారు తిరిగి సందేశము పంపిరి. దీరిలోని మాటలను బట్టి చూడగా, చైనాయొక్క తోడ్పాటుతో మిత్రరాజ్యాలు ఆసియా ఖండములో దండయాత్ర సాగించునని వ్యక్తమగుచున్నది.

జర్మనిపై నిరంతరం దాడులు జరుగును

అమెరికా విమానదళాధిపతి ప్రకటన

చికాగో, మే 16:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల విమాన దళాధిపతియగు మేజరు జనరలు రాల్ఫ్ రాయిసుగారు "అమెరికా ఆహం"అను సమావేశోత్సవ సందర్భమున ఇట్లు పన్యసించిరి.

ప్రపంచంలోని ఇతరరాజ్యాలన్నియు కలిసి తయారుచేసే విమానాలకంటె ఎక్కువ విమానములను నేడు అమెరికాదేశమొక్కటే తయారుచేస్తుంది.

జర్మనీమీద నిరంతరంగా మిత్రవిమానాలు దాడిసాగించగలవు జర్మనులు సర్వకాల సర్వావస్థలయందును, విమానదాడి అరణ్య సారంగములలోనే ఇక తలదాచుకొని కాలక్షేపం చేస్తూఉండవలసి వచ్చును. 9 యుద్ధరంగములకున్నూ అమెరికను విమానాలు సప్లయి చేయబడుచుండును.

చర్చిలు సందేశం

ఈ సమావేశానికి చర్చిలు యీ క్రింది సందేశం పంపెను.

యుద్ధంలో జయించాలంటే మిత్రరాజ్యాలన్నియు బాగా పెద్ద దమ్ముపట్టవలెను. ఇంతవరకు సాధించిన విజయములవల్లను ముందు సాధించవలసిన విజయముల కొరకును మనలో మనకు గల పరస్పర ద్వేషములను విరమించుకోవాలి.

బర్లిన్పై బ్రిటిషువిమానదాడి

లండను, మే 16:—

గతరాత్రి తిరిగి బర్లిన్మీద బ్రిటిషువిమానాలు బాంబులువేసెను. ఫ్రెంచికోస్తావద్దనున్న శత్రునావలమీదను నార్వేకోస్తావద్దనున్న శత్రునావలమీదనుకూడా విమానదాడి జరుపబడెను. ఒక కిరసనాయిలునావమీద టార్పెడో ప్రయోగించబడెను.

2 శత్రువిమానాలు పడగొట్టబడెను. బ్రిటిషు విమానం ఒకటి కన్పించుటలేదు

ఫ్రెంచికోస్తావద్ద శత్రునావల మురాయొకటి కన్పించగా దానిమీద బాంబులు వేయబడెను. ఆనావల మురాలో 2500 టన్నుల కిరసనాయిలు నావకు తీవ్రంగా దెబ్బతగిలెను.

ఆరకాను యుద్ధం

ఆక్యాబువై మిత్రవిమానదాడి

ఢిల్లీ, మే 15:—

ఆరకాను యుద్ధరంగంలో కొత్తవిశేషాలు ఏమున్నీలేవు. మధ్యబర్మాలోని కాంగు ఆంగు విమానాశ్రయంమీద మిత్రవిమానాలు దాడిచేసి బాంబులు వేసెను. విమానాశ్రయంలోని 5 జపాను విమానాలు ధ్వంసమైనవి. అయిరావతి నదిమీదనున్న వింగ్యాను మీద బాంబులు వేయబడెను.

ఆక్యాబుమీద కూడ బాంబులు వేయబడెను.

అమెరికను విమానాలు బర్మా-చైనా రోడ్డుమీదనున్న లాషియోమీద బాంబులు వేసెను.

ఆరకానులోని కరాకు నైరృతిగా 25 మైళ్లలో నున్న నాయసనుమీద బాంబులు వేయబడెను.

త్వరలో ఇటలీపై దండయాత్ర

లండన్, మే 16:—

త్వరలో ఇటలీపై దండయాత్ర జరుగునవకాశము కలదని ఆదివారం పత్రికలు వ్రాయుచున్నవి.

మధ్యధరా సముద్ర దక్షిణార్ధభాగమునందు మిత్రమండలివారికి విమానాధిక్యతకలదని సండేటైమ్సు పత్రిక వ్రాయుచున్నది: యుద్ధగతిని అత్యంతశ్రద్ధతో వీక్షించు ఒక విలేఖరి అజ్బర్వరు పత్రికలో ఈ క్రింది విధముగా వ్రాయుచున్నాడు:—

ఇటలీ, బాల్కను దేశరక్షణలను బలపరచుటకేమియు జరిగియుండలేదు. ఇటలీదేశ రక్షణను మధ్యధరాసముద్ర రక్షణను ఇటలీవారు ఒంటరిగా కొనసాగింపవలసియుండురు. జర్మనీవారి సహాయము టునీసియాతో సమాప్తమైనదనుట స్పష్టము.

మసులోనికి అవసానదశ

సండేడిస్పాచ్ పత్రిక డిప్లమాటిక్ విలేఖరి ఈక్రింది సూచన గావించుచున్నాడు: మసులోనీ, తన పరిపాలనమును, స్వకీయాధికారమును రక్షించుకొను ప్రయత్నమునను, ఇటలీకి ముప్పువాటిల్లకుండ చేయుటకును డార్లనుపలే చేయునవకాశములను విచారించుచున్నాడు. అతడిట్లు చేయనిచో యుద్ధములో గొప్ప అపజయము కలుగును. మసులోనీ అధికారము అంతమొందును. డ్యూస్ నామరూపములు లేకుండబోవును. తాను చేసిన పనులన్నిటికిని డ్యూసు ఉత్తరవాదిగా నుండవలసినరోజు వచ్చుచున్నది. డ్యూసు అవసానదశ సమీపించుచున్నది.

అమెరికా వ్యాఖ్యాతల అభిప్రాయము

న్యూయార్కునందలి రాయిటరు విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు: —

ఘోరయుద్ధము జరిగినమీదటగాని ఇటలీ యుద్ధమునుండి తొలగిపోదని యిచ్చటి వ్యాఖ్యాతలు తలచుచున్నారు. ఇటలీ ప్రజలు భయభ్రాంతులైనట్లు ఆదేశమునుండి వచ్చిన వార్తలు తెలుపుచున్నను, ఇటలీబలము నాశమగుటకు యింకా చాలకాలము పట్టునని బాగుగా తెలిసిన అమెరికనులలో నధిక సంఖ్యాకులు తలచుచున్నారు. 'మిత్రమండలి సైనికులు ఇటలీ సైనికులనే యుద్ధములో నోడించినప్పుడే విజయము కలుగునని యుద్ధమంత్రి హెన్రీస్టిమ్సను చెప్పిన వాక్యములు వీరి యభిప్రాయమునకు దోహద మొసంగుచున్నవి.

దండయాత్ర ఎచ్చట ప్రారంభమగును

సుప్రసిద్ధ రేడియో వ్యాఖ్యాతపాల్ సాబర్టు యిట్లు చెప్పెను:— మిత్రమండలివారు రహస్యరీతిని దండయాత్రలు చేతురని నా ఉద్దేశ్యము. సరాసరి వారు ఇటలీమీదికి పోరు. ఉత్తరఫ్రాన్సులోను, దక్షిణఫ్రాంసులోను, బాల్కనులలోను మిత్రమండలివారు దాడులు గావించినచో, ఇటలీలో దిగినయెడల యెంతమంది ఇటాలియన్ సైనికులకు పని కల్పింతురో, పరోక్షముగా కూడ అంతమంది ఇటలీ సైనికులకు పని కల్పించిన వారయ్యెదరు.

మరియొక సుప్రసిద్ధరేడియో వ్యాఖ్యాత ఆర్థర్ హాలుగారిట్లు చెప్పుచున్నాడు:— సరాసరి ఇటలీమీదికి బోవుటవల్ల కలుగు ప్రయోజనముకంటె ఇతరత్ర దాడిగావించుటవల్ల కలుగుప్రయోజనము యెక్కువగానుండును.

రేడియో వ్యాఖ్యాత జోసెఫ్ హార్షుగారిట్లు చెప్పుచున్నాడు:—

ఇటలీమీద దండయాత్ర చేయదగిన సమయమువచ్చినట్లు కనబడుచున్నది. ఇటలీనిమనము వశపరచుకొనగలిగియున్నను ఇప్పుడాదేశము మనకవసరమా?

సార్డీనియాపై మిత్రసేనల దండయాత్ర భయము

లండను, మే 16:—

మిత్రవిమానములు సిసిలీమీదను, సార్డీనియాదీవిమీదను సమీపంగా ఉన్న ఇటలీ కోస్తా ప్రాంతాలమీదను మాత్రమే దాడి చేసి బాంబులను వేయుటలేదు.

సిసిలీ చెచ్చియామీద బాంబులు వేయగా ఆ ప్రేలుడుధ్వని ఇటలీ ముఖ్య నగరమైన రోము నగరంలో విన్పించుచున్నవి.

సార్డీనియా దీవిమీదకు మిత్రసేనలు దండెత్తునని ఇటాలియను ప్రజలు భయపడుచున్నారు.

ఇటలీ ప్రకటన

రోము, మే 16:—

ఇటలీ కోస్తావెంట ఆయుధములు సిద్ధపరచబడి బందోబస్తులు చేయబడుచున్నవి.

సిసిలీలోని ట్రిపానీ నగరంమీద గత రాత్రి బాంబులు వేయబడెననియు చాలా నష్టము కలిగెననియు ఇటలీ ప్రభుత్వ మొక ప్రకటన చేసెను.

భారతీయ వైద్యులు

బివర్లీనికెలాస్ ప్రశంస

లండను, మే 15:—

పెషావర్ ఆసుపత్రిలో చికిత్స నందుతున్న నికెలాస్ గారు సండే క్రానికల్ పత్రికకు ఇట్లు వ్రాశారు:— నేనుకలుసుకున్న ఇండియన్ డాక్టర్లకు నర్సులకు నాగాఢ ప్రశంసను తెలుపదలచుకున్నాను. వాళ్లకున్న స్వల్ప సాధనసంపత్తిలో ఎంత తెలివి తేటలుగా వ్యవహరిస్తారో ఒక కుగ్రామంలో నాకు తటస్థపడ్డ ఒక డాక్టరువల్ల తెలుసుకున్నాను.

భావిభారత వైద్యప్రశస్తికి అల్లాంటి వాళ్లు శుభచిహ్నాలు.

అవకాశం ఇస్తే పైకిరాగలరు. దేశారోగ్యం బాగుపడాలంటే ఒక్క డాక్టర్లేకాదు నర్సులుగూడా కావాలి. 665 వేలమందికి ఒక్కనర్సు చొప్పున భారతదేశంలో ఉంది. ఇన్నాళ్లు బ్రిటిషువాళ్లు పరిపాలించి ఎంతముందుకు మమ్మల్ని తెచ్చారో చూపండి అని భారతీయులు అవహేళనచేశారంటే ఆశ్చర్యం కాదు. ఇండియాలలో యుద్ధం కోసం పెట్టే ఖర్చు దేశాభ్యుదయానికి వెచ్చిస్తే నూతన శకం ఆరంభ అయ్యేది. భారతదేశంలో నర్సులకి పైకులాలవాళ్లురారు. స్వాతంత్ర్యం రావటంతో ఈనీచభావం తొలగిపోతుందని కొందరి ఊహ. ఇది గౌరవమైన వృత్తిగా తలచి పైకి తీసుకరావలసిన భారం వుంది.

జర్మనీలో పాతవస్తువుల సేకరింపు

స్టాక్ హోము, మే 16: —

జర్మనీలో అన్ని స్థలాలలో గల అన్ని పాత పాదరక్షలను వస్త్రములను తదితర వస్తువులన్నిటిని పూర్తిగా సేకరించాలని జర్మను ఆర్థికమంత్రి ఫంక్ గారొక ఉత్తరువు చేసియున్నారని బర్లినునుండి యిక్కడ వార్త తెలిసినది. సైనికులకు, యుద్ధపరిశ్రమలలో పనివారికి వస్త్రములు పాదరక్షలు సప్లయి చేయుటకు పాతవస్తువులను సేకరించుట అవసరమని ఫంక్ గారి విన్నపం దెలుపుచున్నది.

రహస్యంగా ధాన్యము రవాణా

సరుకు స్వాధీనపరచుకోబడెను

బెజవాడ, మే 17:—

3 పడవలు ఒక స్థానికవర్తకుని బియ్యం బస్తాలతో గుంటూరు జిల్లాలోనికి రహస్యంగా రవాణా యగుచుండుటను మాచి ఆ బియ్యమును వశపరచుకొని పర్చేజింగు ఆఫీసరు రా॥ సా॥ మాధవరావు నాయుడుగారు 12 తేదిని సర్కారుకు దాఖలుచేసిరి.

పర్చేజింగు ఆఫీసరు తలవని తలంపుగా అచటికివచ్చి ఆ పడవల సరకు పట్టుకొనెను ఈసరకు పశ్చిమ గోదావరి నుంచి వచ్చుచుండెను. ఎవుమతిదారులపై బెజవాడ జాయింటు మేజస్ట్రేటువద్ద కేసు చేయబడెను

ధాన్యంధర కంట్రోలు

ఈప్రాంతాలలో ధాన్యం బస్తా 1 కి రూ. 18 ల వరకు ధర హెచ్చెను. ఈధరను తగ్గించుటకొరకై పర్చేజింగు ఆఫీసరు, 80 వేల మణుగుల ధాన్యాన్ని సర్కారువశములో నుంచుటకు ఏర్పాట్లు చేసెను. ఇందువల్ల ధాన్యంధరలు సరసమైనప్రమాణంలోకి రాగలవని యూహింపబడుచున్నది. (ప్ర. వి.)

పొన్నూరులో నిషేధపు ఉత్తరవు

పొన్నూరు, మే 17:—

ఇటీవ సబు మేజస్ట్రేటుగారు శ్రీ భావనారాయణస్వామివారి ఉత్సవముల సందర్భమున ఈ వూరులో 50 మందికంటె ఎక్కువ మంది ఒక్కచోట చేరరాదని నిషేధిస్తూ పి ఎస్. ఆర్టు 75 సెక్షనుక్రింద నిన్న వుత్తరువులు జారీచేసిరి. ఈ వుత్తరువులు చెలరేగ్యాధితిస్థవరకు అమలులో నుండును. ఇంతవరకు నిడుబ్రోలు, పొన్నూరు ప్రాంతములలో 5 గురుకు కలరా తగిలింది. ముగ్గురు మరణించిరి. (స్వ. వి.)

వేజీలు వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

1168

ఆయుర్వేదభూషణ, పిటూరి నాగదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగురచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పబొమగయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపుసెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసిన.

న్యూగినీయుద్ధం

జపాను విమానదాడి

జపాను నౌకానష్టం

లండను, మే 16:—

న్యూగినీలో సాలమువాకు నైరృతిగా 35 మైళ్లదూరంలో ఉన్న వాయుమీద 84 జపాను విమానాలు నేడుదయం దాడిచేసి బాంబులు వేసెను. మిత్రమండలి సేనలకు నష్టము కలుగలేదు.

న్యూగినీలోని బాంబుమూబీ గ్రామంమీద 65 జపాను విమానాలు దాడిచేసి బాంబులు వేసెను.

మోరెస్బీ రేవుమీద జపాను విమానాలు దాడిచేసి రాగా 2 జపాను విమానాలు పడగొట్టబడెను.

మిత్రవిమానాల దాడులు

మిత్రవిమానాలు తనకనావు విమానాశ్రయంమీదను రాబాలు మీదను దాడిచేసి బాంబులు వేసెను. నబీరీ, (డచ్చి న్యూగినీ) మీదకూడా బాంబులు వేయబడెను.

గత 2 దినములనుండియు జపాను విమానాలు చాలా చురుకుగా పనిచేయుచున్నవి. గత 2 దినాలలో 113 జపాను విమానాలు దాడి సాగించెను. వీనిలో 9 జపాను విమానాలు పడగొట్టబడెను.

బాంబు మూబీవద్ద ఉభయపక్షముల గస్తీ సేనలకు సంఘర్షణములు జరుగుచున్నది ఇచట జపానువారు 64 విమానాలతో వచ్చి బాంబులు వేసినను మిత్రసేనకు వారు కలుగజేసిన నష్ట మేమియు లేదు.

సాలమను దీవులవద్ద

సాలమను దీవులవద్ద బూయిను ప్రాంతంలో కొన్ని జపానునావలు కన్పించగా దానిమీద అమెరికను విమానాలు గతరాత్రి టార్పెడోలను ప్రయోగించెను.

కాహిలీమీదను బాలారీమీదను కూడా మిత్రవిమానాలు బాంబులు వేసెను.

ఒక జపాను సరకుల నావమీద బాంబులు సూటిగా తగిలి ఆనావ బద్దలయ్యెను. ఇచటి జపానునావలమీద మిత్రవిమానాలు వరుసగా 2 రోజులు విమానదాడి జరిపెను.

జపాను నౌకానష్టం

గత 19 మాసాలలో పసిఫిక్కు సముద్రంలో జరిగిన యుద్ధంలో 306 జపాను నావలు మునిగిపోయెను. అమెరికావారిని మాత్రమే నష్టము యైనను, శత్రువుల చేతిక్కడుకుండా అవి నాశనం చేయబడినవైయున్నది. పై చెప్పినదిగాక మరొక 49 జపానునావలు బహుశః మునిగియుండును.

చైనా యుద్ధం:

చికియాంగు పట్టణంలో జపానుసేనల ప్రవేశము

యాంగ్సినది దక్షిణతీర పట్టణముల ఆక్రమణ

చంకింగ, మే 16:—

జపానుసేనలు యాంగ్సినది దక్షిణ తీరమందున్న పట్టణములలో ప్రవేశించెను. ఈ పట్టణములు టుంగుటింగు సరస్సుకు వాయవ్యంగా ఉన్నవి. కుంగాను అనే పట్టణము జాపానువారిచేఆక్రమించబడెను. చికియాంగు పట్నము లోని వీధులలో పోరాటం జరుగుచున్నది.

బాంగ్టెసువైపుకు పోవలెనని జపానుసేనలు ప్రయత్నించుచున్నను వారి ప్రత్నయము అంతగా కొనసాగుటలేదు. పాంగెతుకు ఉత్తరంగా 60 మైళ్లలో సెన్ షివద్దనే ఇంకను పోరాటం జరుగుచున్నది.

సిన్ షివద్ద పోరాటం

సిన్ షివద్ద అనగా టంగుటింగు సరస్సుకు పడమటియొడ్డున 20 వేల జపానుసేన యుద్ధంచేయుచున్నది. నిన్నటివరకు 1,000 మంది జపానుసైనికులకు జనహాని కలిగెను.

సిన్ షేకు ఆగ్నేయంగా అన్సియాంగుకు దక్షిణంగా పోరాటం జరుగుచున్నది.

కుంగానుకు పశ్చిమంగా పోరాటం జరుగుచున్నది.

యూనానను పరగణాలో

యూనానుపరగణాలో బర్మాసుంచి వచ్చేరోడ్డుకు ఉత్తరంగా పెంగుచంగు వద్ద పాల్వీనునదికి పశ్చిమంగా పోరాటం జరుగుచున్నది. జపానువారచటకు కొత్తసేనలు తీసికొని వస్తున్నారు. ఉత్తరంగా పోవలెనని జపానుసేన ప్రయత్నిస్తోంది గాని సాగకపోలేదు.

కున్మింగువద్ద విమానయుద్ధం

ఆదివారంరాత్రి కున్మింగుమీదకు దాడిచేయబడిన 40 జపానువిమానాలలో 15 జపాను విమానాలు పడగొట్టబడెను. మరొక 10 కూడ పడగొట్టబడియుండును. కొలదిగా బాంబులను వేసి జపానువిమానాలు పారిపోయెను.

244 శత్రునావలు చెడగొట్టబడెను. కాని వానిలో చాలాభాగం తిరిగి సముద్రప్రయాణం చేయుచునే యున్నవి. ఈ ఫిషిక్కు యుద్ధంలో అమెరికావారికంటె మూడు రెట్లు నౌకానష్టం జపానుకు కలిగెను.

ఉబ్బసము, సెగ, మధుమేహము

లకు దివ్యమైన ఔషధములు (మూలికలు) గ్యారంటీగా పనిచేయును. సీసా రు. 2-8-0 మాత్రమే.

శివ్రన్ అండు కో, తణుకు.

దక్షిణాఫ్రికాలో ఎన్నికలు

స్మట్సుసేనాని ప్రకటన

లండన్, మే 16:—

దక్షిణాఫ్రికా జనరలు ఎన్నికలను జూలై 17 వ తేదీని జరుపునట్లు యూనియను ప్రభుత్వపు నిశ్చయమును స్మట్సు సేనాని నేడు ప్రకటించెను. ఎన్నికలకు ప్రచారం యిప్పటికె ప్రారంభమైయున్న కారణమున యూనియను ప్రభుత్వం తదనుగుణముగా ఎన్నికల తేదీపైరోజుకు నిర్ణయించినదని వారుచెప్పిరి. తనపార్టీ ఎన్నికలలో విజయంపొంది అధికారానికి వచ్చినయడల జర్మనీతో రాజీచేసుకొనేందుకు తన పార్టీ యత్నించగలదని డా॥ మలాన్ గారు అభిప్రాయం దెలిపియున్నారు. స్వాతంత్ర్య ప్రియులెవ్వరునూ యీ పైకిని సమర్థింప రనియు ఇపుడు మిత్రసేనలకు విజయాలు సేకూరుచున్నవనియు, శత్రువులను పూర్తిగా ఓడించుకాలము త్వరలో ఆసన్నముకాగలదనియు. ఇట్టిస్థితిలో దక్షిణాఫ్రికాకు పార్టీ విభేదాలు కలిగి ఐకమత్యంలేకున్న యడల అనర్థకమగుననియు. ప్రతిపక్షము యీవిషయము బాగా తెలిసికొని పనిచేయవలసియున్నదనియు స్మట్సుగారు హెచ్చరించిరి.

జపానువారి వశమునగల మిత్రఖైదీలు

లండను, మే 16:—

ఫిలిప్పైనుదీవులలో మనిలాయందు నిర్బంధితులుగా నుండిన బ్రిటిషు అమెరికను సివిలియను ఖైదీలు లాస్ బానస్ అను చోటగల కొత్తమకాణానకు పంపబడినట్లు టోకియో రేడియో జలిపెను. లాస్ బానస్ ఒక మంచి ఆరోగ్యస్థలము.

బెల్జియము ప్రజలకు బ్రిటిషు విదేశాంగమంత్రి సందేశము

లండన్, మే 16:—

శత్రువుల బారినుండి బెల్జియమును తప్పించి స్వతంత్ర దేశముగా నొనర్చుట బ్రిటను సంకల్పమనియు యీ యభీష్టము త్వరలోనే సిద్ధించుననియు బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెనుగారు బెల్జియము ప్రజల నుద్దేశించి లియోపాల్డు విల్లోతో బెల్జియను రేడియో స్టేషను ప్రారంభోత్సవ సమయమున ఒక సందేశము పంపిరి.

ఫిలిప్పునివేదిక ప్రకటింపవలెను

అమెరికా భారతీయ ప్రముఖుని కోరిక

న్యూయార్కు, మే 16:—

అమెరికాలోని ఇండియాలీగు ప్రెసిడెంటగు సర్దారు జే. జే. సింగుగారు ఇట్లు ప్రకటించిరి.

ఇండియాకు రూజువెల్టుగారి సొంత రాయబారిగా వెళ్లివచ్చిన ఫిలిప్సుగారు తయారుచేసిన నివేదికలోని విషయములను వెల్లడించవలెను.

భారతదేశ వ్యవహారాలు పరిష్కారం కావడం చాలాముఖ్యం. వారి నివేదికలోని విషయములను వెల్లడిస్తే భారతీయులకు భయమేమీలేదు. కాబట్టి ఫిలిప్సుగారు తాము తెలిసికొన్న విషయాలను వెల్లడించుటకు రూజువెల్టుగారు అనుమతించవలెను.

బొగ్గుగనుల పనివారికి విజ్ఞప్తి

పిట్సుబర్గు, మే 16:—

బొగ్గుగనుల పనివారు తమపనులు కొనసాగిస్తూ అక్షరాజ్యాలను ఓడించు ప్రయత్నమున సహాయపడాలని కోరుతూ అమెరికను ప్లాంటుకాంగ్రెసు జాతీయ కమిటీ యీదినం ప్రకటన గావించెను.

డెన్మార్కు ప్రజలకు క్రిస్టియన్ రాజు విజ్ఞప్తి

లండన్, మే 16:—

డెన్మార్కు బహుశా ఇక కష్టకాలం అనుభవించవలసి యుండుననియు ప్రజలు దేశశాంతికి భంగం కలుగజేయకుండా నుండవలెనని క్రిస్టియనురాజు విన్నవించెనని డేనిష్ రేడియో చెప్పెను.

లండనులో విమానదాడి హెచ్చరికలు

లండను, మే 16:—

ఆదివారము రాత్రి లండనులో విమానదాడి హెచ్చరిక చేయబడెను. అత్యల్పకాలమే యీ హెచ్చరిక యుండెను. రెండవ హెచ్చరిక కూడా తిరిగి త్వరలోనే చేయబడెను.

మూడవ విమానదాడి హెచ్చరిక కూడా చేయబడెను.

రెండవ హెచ్చరిక దీర్ఘకాలముండెను.

ఏలం అమ్మకము

ఎస్. ఎం. సడిక్ బ్రదర్సు ఇన్సాల్వెన్సీ
ఐ. పి. నెం. 70 ఆఫ్ 1942

ఇనపపెట్టె, మోటారుకారు, గోడ గడియారం, ఫర్నిచరు, 95 బస్తాల కరక్కాయలు (Myrobalans) ది 1943 సం. మే 30-వ తేదీ ఆదివారం ఉదయం గం. 11 లకు, ఏలూరు, చింతలపూడి రోడ్డు, తెంగళ్లమూడి గ్రామ మందలి తోళ్లు పదును చేయు ఆవరణలో మెసర్సు ముర్రె అండ్ కంపెనీ, ఆక్షనర్సుచే యేలం వేయబడును.

ఇతర వివరములకు, మెసర్సు ముర్రె అండ్ కో, ఆక్షనర్సు, నెం. 5, తంబుచెట్టివీధి, జి. టి. మద్రాసునకు వ్రాసుకొనుడు.

నోటీసులు

ఎం. & ఎస్. ఎం. రైల్వే కంపెనీ లిమిటెడ్.

లోకల్‌గాను, త్రోగాను బుకింగుకు పనికివచ్చు, నెం. 18789/8 రు "టువే" రశీదు బుక్కుయొక్క నాలుగు ఫోలియోలు సాల్టు కొటార్సుకు జారీ చేసినవి కనబడుటలేదు. కాబట్టి పై నెంబర్లు గల ఎం. & ఎస్. ఎం. రైల్వే రశీదు ఫారములు ఎవరు తీసికొనగూడదని ప్రజలకు యిందు మూలముగా హెచ్చరిక చేయడమైనది

పెనుకొండ డి॥ ము॥ కోర్టులో
S. C. 78/43 I. A. 35/43

వాదులు:—1. కట్టా వెంకటసుబ్బయ్య, 2. పిన్నేపల్లి నాగప్ప, మర్చెంట్సు, హిందూపురం.

ప్రతివాదులు:—1. త్రిపురాంతకం బసప్ప, 2. పకలా నారాయణమూర్తి, 3. కె. ఆర్. వెంకటేశయ్య, 4 సి. యం. ఇబ్రహీం సాహెబ్, మర్చెంట్సు, హిందూపురం.

హిందూపురం, మండీవర్తక సంఘమునుండి, వాదులకు రావలసిన రు 170/-లు, కోర్టుఖర్చులు, వడ్డీవగైరాలతో రాబటుకొనుటకుగాను, పైన కనబరచిన ప్రతివాదులపైన Order 1, rule 8 C. P. C. ప్రకారము representative దావా, దాఖల్ చేయబడినదనిన్నీ, సదరు దావాయన్ను, అర్జీయన్ను 10-6-1943 వ తేదీకి వాయిదా వున్నదనిన్నీ, పై ప్రతివాదులు, యితర సంఘపు మెంబర్లను, యీ దావాలో represent చేయు విషయంలో తకరారు యుండువారు పైతేదీన కోర్టుకు తెలుపకోవచ్చునని అందరికి తెలుపడమైనది.

పెనుకొండ 15-5-43 } జి. జానకిరామశర్మ, బి. ఎ. బి. యల్., వాదుల వకీలు.

13 వ ఫారం

డ్రాఫ్టు స్కీము ప్రకటన నోటీసు.
(1933 మద్రాసులోకల్ ప్లానింగు రూల్సులోని 43 వ రూలు ననుసరించి)

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, దిగువ షెడ్యూలులో వివరింపబడిన యేరియాకు మునిసిపలు కౌన్సిలు వారిచే తయారుచేయబడిన, పేరాజు పేట ఎక్స్‌టెన్షన్ లోకల్ ప్లానింగ్ స్కీము యొక్క డ్రాఫ్టుస్కీము, ది 10-5-43 తేదీన మునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డునందు ప్రకటింపబడినది.

2. సదరు డ్రాఫ్టు స్కీమును, దానికి సంబంధించిన యితర యెంక్లోజర్లు, మ్యాపులను, మునిసిపలు ఆఫీసులో, ఆఫీసు పనిచేయు కాలములందు ఉచితముగా పరిశీలించుకొనవచ్చును. స్కీము, మ్యాపులయొక్క నకళ్లు గూడ, యీ దిగువ వెలలకు మునిసిపలు ఆఫీసులో దొరకును.

స్కీము రు. 8/- మ్యాపు నెం. 2 రు. 2/-

3. ఈ డ్రాఫ్టు స్కీమువల్ల యిబ్బంది పొందువారు ఎట్టి ఆక్షేపణలు గాని, సూచనలు గాని చేయదలచినచో, 1-8-43 తేదీలోపుగా, వ్రాతమూలకముగా, కమీషనరు గారికి తెలియపర్చుకొనవలెను.

మెడ్యూలు.

సదరు యేరియాయొక్క హద్దులు:
ఉత్తరం: నెం. 2 వార్డులోని టి. ఎస్. నెం. 153
తూర్పు: బ్యాంకు రోడ్డు (నెం. 2 వార్డులోని టి. ఎస్. నెం. 152.)
దక్షిణం: పేరాజుపేటపీఠి, (నెం. 2 వార్డులోని టి. ఎస్. నెం. 198.)
పడమర: రాజారోడ్డు (నెం. 1 వార్డులోని టి. ఎస్. నెం. 148.)

మునిసిపల్ కార్యాలయం కాకినాడ 8-5-43 } కె. రామకృష్ణయ్య, కమీషనరు, కాకినాడ మునిసిపాలిటీ.

ఉచితము

డిజైను, కళాకాంతులలో స్వచ్ఛమైన బంగారానికి తీసిపోనటువంటి, మన్యాలోయ్డు అధరణాలను నిరీతిక సమయంలో అద్భుతరీతిలో రూ. 10 లు పంపాలించుకొనండి.

కరిత్రొత్త ఫ్యాషన్ నగలు నాలుగుకలకాంపిలు పెట్టుకు, బోనస్, ప్యాకింగులకు రు 0-11-0 ల స్టాంపులు పంపువారికి సప్లయి చేయబడును. ఏజన్సీమరకులు, క్యాటలాగు ఉచితము. F-1(2-85)

FEDERAL INDUSTRIES,
(A. P.) P. B 330, Lahore.

గంటలపంచాంగం

స్వభాను సం॥ వైశాఖ శు॥ చతుర్దశి
1943 సం॥ మే 18 మంగళవారం
మం॥ నక్ష తెలి-19 ప్వా రా 1-34 వర్జ్యం ఉ 7-7 ల 8-43 ప.
శు॥ పూర్ణిమ మే 19 బుధవారం
బు॥ పూ తె 4-1 విశా రా 1-7 వర్జ్యం ఉ 7-3 ల 8-37 ప. సుడిగాలి వర్జ్యం.

ఆంధ్రపత్రిక

స్వభానుసం॥ వైశాఖ శు॥ త్రయోదశి
సోమవారము

అంబేద్కరుగారి సూచనలు

పాకిస్థాన్ విషయంలో జిన్నాగారి షరతులను, ముస్లిం లీగేతరులగు మహమ్మదీయులలో గాని, ఇతర భారతీయులలో గాని కన్నెత్తి చూచినవారైనా లేరు. ఫోయారు. జిన్నాగారితో సఖ్యతకోసం ప్రాకులాడుచున్న రాజగోపాలాచారిగారు కూడా, మహమ్మదీయ లధిక సంఖ్యాకులుగ నున్న ప్రాంతాలలో, స్వయం నిర్ణయ సూత్రం ఒక్క మహమ్మదీయులకు మాత్రమే వుండాలనే జిన్నాగారి షరతును ఇంకా అంగీకరించి యుండలేదు. బహుశా ఆగౌరవంతాను దక్కించుకోవాలని గాబోలు, రాజప్రతినిధి కార్యవర్గసభ్యుడగు అంబేద్కరుగారు, జిన్నాగారి షరతును బలపరిస్తూ, కొన్ని సూచనల గావించుచు, పాకిస్థాన్ సమస్యను పరిష్కరించుకుంటేనేగాని రాజ్యాంగప్రతిష్టంభన తొలగుట అసంభవమని పల్కిరి. ఇది, ముస్లింలీగుప్రముఖులలో నొకరగు మాలిక్ బర్కట్ అలీగారికి ఆనందం కల్గించడంలో ఆశ్చర్యం లేదు.

అంబేద్కరుగారి పుడు గావించిన సూచనలప్రకారము, మహమ్మదీయులధికముగ నున్న ప్రాంతములలో, పాకిస్థాన్ విషయమున మొదటప్రత్యేకముగ మహమ్మదీయుల అభిప్రాయమును గనుగొనవలసి యుండును. వారి యందధిక సంఖ్యాకులు విభజనకు అనుకూలముగ నున్నచో, ఆ ప్రాంతములయందలి మహమ్మదీయేతరులకు ప్రత్యేకముగ "రిఫరెండము" జరిపి, వారు హిందూస్థానమున జేరునదియు లేక పాకిస్థాన్ నందే యుండదలచినదియు దెలిసికొనవలెను. పాకిస్థాన్‌నందు చేరుటకు వారిలో అధికసంఖ్యాకు లంగీకరింపనియెడల, మహమ్మదీయేతరులధికసంఖ్యాకులుగ గల జిల్లాలను వేరుచేసి హిందూస్థానమున చేర్చుటకు సరిహద్దు నిర్ణయసంఘమును నియమింపవలెను. ఈ పద్ధతివలన, ఏదో యొకసంఘమువా రత్యధిక సంఖ్యాకులుగ నున్న ప్రాంతములు వేరుచేయవచ్చునను మాట నిజమే. కాని, మహమ్మదీయు లత్యధికసంఖ్యాకులుగనున్న ప్రాంతములయందలి మహమ్మదీయేతరుల విషయమేమి? పాకిస్థాన్‌కు ఇష్టపడని మహమ్మదీయుల మాట యేమి? ఏప్రాంతముగాని, పాకిస్థాన్‌నందు చేరుటామానుటా యను విషయమును నిర్ణయించునపుడు అచట నివసించు ప్రజ లందరిలో అధికసంఖ్యాకుల అభిప్రాయమును గదా మన్నించవలసినది. అంబేద్కరుగారి సూచననుసరించిన యెడల నూటికి 54 వరకు మహమ్మదీయులు గల బెంగాలు వంటి రాష్ట్రములలో, 28 మంతుల మహమ్మదీయులు దేశవిభజనకు అనుకూలముగ నుండు నెడల—వారి యభిప్రాయమే నెగ్గవలసి యుండును. 46 వంతులగు మహమ్మదీయేతరుల యొక్కయు 27 వంతుల మహమ్మదీయుల యొక్కయు వాంఛలు త్రోసివేయబడవలసి యుండును. ఈ విధముగ, జనాభాలో 72 వంతుల అభిప్రాయమును త్రోసిపుచ్చి 28 వంతుల ప్రజల నిర్ణయమునే సాగించుట, ప్రజానిర్ణయమని చెప్పుటకంటె హాస్యాస్పద ముండునా! ఇట్టి వైపరీత్యమును గుర్తించియే, క్రిప్సు సూచనలయందు బ్రిటిషు ప్రభుత్వము, భారత సమాఖ్యయందు చేరుటయా లేదా అను విషయమును నిర్ణయించుకొను నధికారమును, ఆయా ప్రాంతముల ప్రజా నిర్ణయమునకు వదలివేసెదమనిరి. భారత దేశైక్యత తనకు ప్రాణపదమని పల్కిన గాంధి మహాత్ముడు గూడ, ఏ ప్రాంతము గాని తాను వేరుపడ నిశ్చయించుకొనుచో, దానిని నిరోధించుట కెవరికిని శక్యము గాదని తెలియజేసెను. మహమ్మదీయులందరు నిజముగ పాకిస్థాన్‌ను వాంఛించుచుండి రని జిన్నాగారు నిజముగ నమ్ముచున్న యెడల, ఈ సూచనల నెందు కంగీకరింపరాదు. మహమ్మదీయులయందే అధికసంఖ్యాక అభిప్రాయమును మాత్రమే గనుగొనవలెనని యెందుకు పట్టుపట్టవలెను. జిన్నాగారు దెలుపునటుల ముస్లింలీగే నిజముగ మహమ్మదీయులందరికి ప్రాతినిధ్యము వహించుచున్న యెడల, రిఫరెండము జరుగునపుడు మహమ్మదీయులందరను పాకిస్థాన్‌కు అనుకూలముగ వోటు చేయించుట అసాధ్యమా! జిన్నాగారి సూచనల నంగీకరింపకపోవుటను చూడ మహమ్మదీయులలో గూడ విశేష సంఖ్యాకులు పాకిస్థాన్‌కు ప్రతికూలు రనువిషయ మాతనికి గూడ దెలియు నని స్పష్టపడుట లేదా?

పాకిస్థాన్ సమస్యను హిందువులును మహమ్మదీయులును పరిష్కరించుకొననిది రాజ్యాంగ ప్రతిష్టంభనను నివారించుట కెట్టి ప్రయత్నములు గాని గావింపబడజాలవని అంబేద్కరుగారి సందర్భమున హెచ్చరించిరి. అట్లనుటలో వారి యుద్దేశమేమో దెలియదు. తన సూచనలయందు దెలుపబడిన విధముగ దేశవిభజనకు అంగీకరించి ప్రజలందరు జిన్నాగారికి పాదాక్రాంతులు గావలె ననియు లేనియెడల, ముక్తి యుండదనియు వెల్లడించుట అంబేద్కరుగారి అభిప్రాయమా. అట్లగుచో—భారత దేశైక్యత తమ ప్రథమ లక్ష్యమని బ్రిటిషు ప్రభుత్వమును, రాజప్రతినిధియు గావించుచున్న ప్రకటనల మాటయేమి? వారి విభజన కంగీకరించెదరా? గవర్నరు జనరలు కలకత్తాయందు ప్రసంగించుచు భారత దేశైక్యతను కాపాడుట తమ ప్రథమ లక్ష్యమని స్పష్టపరచి ఎంతకాలమో గాలేదే. అట్టివో, ఆతని కార్యవర్గ సభ్యులలో నొకరగు అంబేద్కరు గారివిధముగ దేశవిభజనకు ప్రచారమొనర్చుచుండుట కంటె విరుద్ధముండునా?

హిట్లరుకు ప్రత్యేక అధికారాలు

లండన్, మే 16:—

జర్మను వార్తాసంఘం యీ వారాత్రి యిట్లు ప్రకటించెను.

హిట్లరుకు ప్రత్యేక అధికారాలిస్తూ 1943 మార్చి 24 వ తేదీని జారీఅయిన శాసనమును మళ్లీ కొంతకాలం వరకు పొడిగిస్తూ మే 10వ తేదీ హిట్లరు ఒక ఉత్తరువు గావించెను. పనకటి శాసనం మే 10 వ తేదీతో అంతమయ్యును.

ప్రత్యేకాధికారముల కాలపరిమితి పొడిగించే యీ ఉత్తరువును ప్రభుత్వము జర్మను రీచ్‌స్టాగ్ అనుమతి పొందవలెనని ఒక సదరు కలదు.

లండనులో వాన్ ఆర్నిం

శత్రు నిశ్శేష ప్రయత్నాలు

లండను, మే 16:—

జనరల్ వాన్ ఆర్నిం విమానంలో ఇవాళ లండను తీసుకొచ్చారు. రాయల్ ఎయిర్ ఫోర్సువాళ్లుదక్షిణవిమానాశ్రయంలో దింపి లండను రహస్యంగా తీసుకువచ్చి, వారి ఆఫీసువారికి ఒప్పచెప్పారు. యుద్ధఖైదీగా పిరిని వారి ఉద్యోగ హోదాలకు ఉచితమైన మర్యాదలతో గౌరవిస్తారు. పిరి ఉనికి గోప్యంగా ఉంచుతారు. జర్మను సేనలలో పిరికెంత జీతం యిస్తారో అంతే ఉంటుంది.

శత్రువును నిశ్శేష మొనర్చుట

ఉత్తరాఫ్రికా యుద్ధ కార్యాలయ ప్రకటన యిట్లు దెలుపుచున్నది. ట్యూనీసియా యుద్ధరంగమున శత్రు సేనలను నిశ్శేషమొనర్చు పని ఖైదీలను పంపివేయుపని యీవాళ కూడా జరిగెను.

పాలెర్మోపై విమానదాడి

వెల్లింగ్టన్ బాంబర్లు మే 14, 15 రాత్రి పాలెర్మోను బాంబుచేసెను. డాకులలోను, పారిశ్రామిక ప్రాంతాలలోను మంటలు లేచెను. నిన్న విమానాలు పహరాచర్యలు మాత్రమే నిర్వహించెను మన విమానాలేవియును తప్పిపోలేదు.

యుద్ధరంగం వదలిపోవటానికి అక్షసేనలకు వీలులేక పోయెను

ట్యూనీసియానుండి అక్షసేనలు ఖాళీచేసి పోవటానికి యత్నించియుండిన యెడల వారియత్నమును నిరోధించుటకు మనవిమానాలు విమానాలు సర్వసిద్ధముగా నుండెను. మన దిగ్బంధనమును తప్పించుకొని పోవుటకు సాధ్యపడక అక్షసేనలు ఆ యత్నం చేయలేదు. మనవాలు, విమానాలు శత్రువుల రవాణాసాధనలను అంతకుపూర్వమే చాలా నిర్మూలించిన కారణముగ ట్యూనీసియాను ఖాళీచేసి వెళ్లటానికి వారికి వీలుకాలేదు.

బ్రిటనులో వందనోత్సవములు

ట్యూనీసియాలో కలిగిన విజయమునకు యీ దినము బ్రిటను అంతటను వందనోత్సవాలు జరిగెను. లండనులో జనులు కడు ఉత్సాహము జూపుతూ, అనేకక్రైస్తవాలయములలో ప్రార్థనలు సలిపిరి.

ఖైదీల సంఖ్య 193000

విజయోత్సవముల వారమును ప్రారంభిస్తూ మాటిస్టాక్ ప్రభువు ట్యూనీసియాలో పట్టుబడిన ఖైదీల సంఖ్య 193000 పైబడుననియు అందు జర్మనుఖైదీలు 15000 యుండురనియు చెప్పిరి.

రాజుగారికి చర్చిలు వ్రత్యుత్తరం

ట్యూనీసియా విజయమునకుగాను రాజుగారు చర్చిలుగారిని అభినందిస్తూ వ్రాసిన లేఖకు చర్చిలు ప్రధాని ఈ క్రింది ప్రత్యుత్తరం పంపిరి.

మీపొగడ్తలు నాయోగ్యతకు మించియున్నవి. ఆ ప్రశంసలు నాకు సర్వదా ప్రతికియుండేవరకు సంతోషము కలిగించునవిగా నుండును.

ట్యూనిస్‌లో కొత్త బే

ట్యూనిస్‌లో కొత్త బేయు సిడి ఆలీపాషాగారు నిన్న మధ్యాహ్నం పదవిని స్వీకరించాడని ఆల్జియర్సు రేడియో ప్రకటించెను.

పదభ్రష్టుడైన ట్యూనిస్ బే తన 25 భార్యలతోకూడి మడగాస్కరుకు వెళ్లాడని ఆల్జియర్సునుండి అమెరికా ఆసోసియేటెడ్ ప్రెస్‌కు వార్త అందినది.

మాస్కోకు రూజువెల్టు ప్రత్యేక ప్రతినిధి పయనం

వాషింగ్టన్, మే 16:—

మాస్కోకు పయనమై వెళ్లుచున్న జోసఫ్ డేవిస్‌గారు రూజువెల్టు అధ్యక్షుని ప్రత్యేక ప్రతినిధి యిక్కడికి అరుదెంచిరి. వాషింగ్టన్‌లో అమెరికా మంత్రి డ్రేపర్ గారు జనరలు కాన్లీగారు సోవియటు రాయబారి యం. స్మిర్నొవుగార్లు వారికి స్వాగతమిచ్చిరి. డేవిస్‌గారు విమానంనుండి దిగినతోడనే సీటులేసిన ఒకపెద్ద పసుపు రంగు కవరు వారిచేతికి అందివ్వబడెను. ఆదిస్టాలిన్ గారికి రూజువెల్టు లేఖయీయనియడుగగా బహుశా అయియుండవచ్చునని డేవిస్ గారు చెప్పిరి.

డేవిస్ గారు నేను డ్రైవర్, జనరలు కాన్లీ యం. స్మిర్నొవుగార్లతో సంప్రదింతును. ఇక్కడనుండి డేవిస్ గారు త్వరలో మాస్కో వెళ్లెదరు.

అమెరికను సైనికోద్యోగుల అగమనం

అమెరికా యుద్ధశాఖ అసిస్టెంటు చీఫ్ మేజరు జనరలు థామస్ హాండిగారు అమెరికా విమానపర్వపు చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజరు జనరలు జార్జిగారు కైరోనుండి యిక్కడికి వచ్చారు. వారిక్కడ కొన్నాళ్లు ఉందురు. అమెరికను సైనికోద్యోగులను సోవియటు సైనికోద్యోగులతో వింగార గిందుకు కష్యమనుచు వారి ఆహ్వానించి యున్నారు.

పాకిస్తాను- డాక్టరు అంబేద్కరు సూచన

నాదరుబరకతాలీగారి ప్రశంస

లాహోరు, మే 16:—

పాకిస్థాన్ భారతముస్లింలీగు కార్యసంఘంలో సభ్యుడుగా వుండి యిప్పుడు పంజాబు అసెంబ్లీలో సభ్యుడుగా వున్న నాదరు బరకతాలీగారు డాక్టరు అంబేద్కరుగా రిడివలచేసిన సూచనను ప్రశంసిస్తూ ఇట్లు వక్క ప్రకటనచేశారు.

భారత ముస్లింలీగువారు పాకిస్తానును కోరుతూ వుండటంవల్ల దేశంలో ఏర్పడిన రాజకీయసమస్యను పరిష్కరించడమును గురించి డాక్టరు అంబేద్కరుగారిమస్తిష్కమును వెల్లడించిన విధానం చాలా ప్రశంసనీయంగా వుంది. భారత రాజకీయాలలో యేర్పడిన అవస్థంభనమును తొలగించుటకు దీనికంటె శ్రేష్టమైన విధానమును ఇదివరకెవ్వరున్న కూడా సూచించివుండలేదు. అంబేద్కరుగారు మిక్కిలి బాగా ఆలోచించియే యీ సూచనను చేశారు. దీనివల్ల తప్పకుండా ఫలితం కలుగుతుంది.

రిఫరెండం

పాకిస్తానుగా యేర్పడవలెనని ముస్లింలీగువారు కోరుతున్న రాష్ట్రాలలో నివసిస్తున్న ముస్లింలందరున్ను భారతయూనియనులోనే వుండవలెనని కోరుకున్నారా లేక విడిపోయి ప్రత్యేకంగా వుండవలెనని కోరుతున్నారా అనే విషయమున నిర్ధారణ చేయడానికి ఈ రాష్ట్రాలలోవున్న ప్రజలలో వక్క ముస్లిం మతానికి మాత్రమే చేరిన సమస్త ప్రజలవద్దను వోట్లు పుచ్చుకోవలెను. అప్పుడు ముస్లిములలో మిక్కిలి హెచ్చుమంది నిశ్చితాభిప్రాయం నిర్ధారణగా తెలుస్తుంది. స్వయం నిర్ణయాధికారాని కిదే మూలసూత్రం అని అంబేద్కరుగారు సూచించారు. ఈ సూచన సరియైనదికాదని అనడాని కెవరూకూడా సాహసించజాలరు.

పాకిస్తాను ప్రాంతాలలో నివసిస్తున్న హిందువులు మొదలైన యితర మతాలవారు ఈ ప్రాంతాలలో అల్పసంఖ్యాక సంఘాలవారే అవతారు. ఈ ప్రాంతాలలో పాకిస్తాను యేర్పడిన యడల యీ మతాలవారు దానికి లోబడివుంటారా లేక దానిలోనుంచి విడిపోగోరుతారా అనే విషయమును నిర్ధారణగా తెలుసుకోవడానికి ముస్లిములు తప్ప తక్కిన అన్ని మతాలవారి లోను సమస్తప్రజల అభిప్రాయమున్ను వోట్లమూలంగా కూడా తెలుసుకోవలెనని కూడా అంబేద్కరుగారు సూచించారు సిద్ధాంత రీత్యా దీనికి కూడా అందరున్ను అంగీకరించక తప్పదు.

భారత ముస్లింలీగువారి రెండు పద్ధతులను యిదివరకు సూచించివుండలేదు. దాంటి నుంచి కారణాలే వున్నాయి.

ఇతరరాష్ట్రాలలో ముస్లిములు

పాకిస్తానులో వున్న ప్రబల ముస్లిములు తప్పతక్కిన అన్ని మతాలవారున్ను యీ ప్రకారంగా కోరేయెడల దానికి ముస్లింలీగువారు విధిగా అంగీకరించవలసిందే. అప్పుడు హిందూస్తానులో అనగా హిందువుల జనసంఖ్య మిక్కిలి హెచ్చుగావున్న రాష్ట్రాలలో నివసిస్తున్న ముస్లిములకుకూడా యీహక్కు వుండితీరుతుంది. ముస్లిములలో సమస్తప్రజల అభిప్రాయమునుకూడా తెలుసుకోవలసే వుంటుంది. ఈ ముస్లిములు హిందూస్తానంలోవుండగోరుతారా లేక విడిపోగోరుతారా అని కూడా తెలుసుకోవాలి. పాకిస్తాను ప్రాంతాలలో వున్న యితరమతాలవారు విడిపోగోరినట్టయితే వారు హిందూస్తానులో ప్రభుత్వంవారి రక్షణను కోరుతారు. అలాగే హిందూస్థానులోవున్న ముస్లిములు విడిపోగోరినట్టయితే వారు పాకిస్తాను ప్రభుత్వమువారి రక్షణను కోరుతారు. ఈ రెండు సార్వజనికసంఘాల అభిప్రాయాలను యేకకాలంలోనే తెలుసుకోవాలి.

పడంబధిక జరుగవలెను

పాకిస్తాను దొరతనంవారి ప్రతినిధులతోను హిందూస్తాను దొరతనంవారి ప్రతినిధులతోను కూడిన వక భారతసంఘం వుండవలెను. ఈ సంఘంలో యీ రెండుసభ్యుల ప్రతినిధుల సంఖ్యయున్ను సమానంగానే వుండవలెను. ఈ రెండు స్థానాలనుంచిన్నీ వచ్చే విజ్ఞప్తులనుగురించి యీ సెంట్రలు సంఘంవారు ఆలోచించి పరిష్కరిస్తూ వుండవలెను. ఈ రెండు స్థానాలకు సమానంగా వర్తించే అన్ని సమస్యలనుగురించిన్నీ కూడా యీ సెంట్రలు సంఘంవారు ఆలోచించవలెను అని కూడా అంబేద్కరుగారు సూచించారుగాని యిటువంటి సెంట్రలు సంఘము నుయేర్పరచవలెనన్న వుద్దేశం ముస్లిముల కెంతమాత్రమున్ను లేదు. ఒకదేశంలోవున్న వేరువేరు ప్రభుత్వాల ప్రతినిధులతోకూడిన వక ఫెడరేషను ప్రతిదేశంలోను కూడా వుంటుంది. ఇండియాలోకూడా యిటువంటి ఫెడరేషను వుండడానికి ముస్లిములు అంగీకరించుటలేదు. గనక పాకిస్తాను, హిందూస్తాను ప్రభుత్వాలకు పడంబధిక జరగవలెను.

బ్రిటిష్ వైమానికుల హత్యకేసు

ముద్దాయిల విడుదల

మాంఛీరు, మే 16:—

బ్రిటను దేశీయులైన ముగ్గురు వైమానికులను చంపారని పదిమందిమీద పోలీసువారిదివరకు మాంఛీరు స్పెషలు జడ్జీకోర్టులో కేసుచేశారు. నేరం రుజువు కాలేదు గనక వారి నందరిని కూడా వదలివేయ వలెనని జడ్జీ తీర్పు చెప్పారు.

యిప్పుడు మళ్లీ యీజడ్జీకోర్టులోనే బ్రిటను దేశీయులైన మరి ముగ్గురు వైమానికులను చంపారని మరి కొంతమందిమీద పోలీసువారు కేసుచేశారు. ఈకేసులో కింది కోర్టులో పోలీసువారి పక్షమున ఆరుగురు సాక్ష్యమిచ్చారు. జడ్జీకోర్టులో వీరు ఆరుగురున్నూ కూడా తిరిగిపోయారు. పోలీసువారికి భయపడి మేము విధిలేక ఆలాగు చెప్పాము. వీరువైమానికులను చంపుతూవుండగా మేము చూడలేదు అని వీరందరున్ను కూడా కోర్టులో తమసాక్ష్యంలో చెప్పారు.

ఈ కేసుగురించి ఒక గ్రామ చౌకీదారుడు మొదట తమకు తెలియజేశాడు పోలీసువారన్నారు. అతని డయిరీలో దీనిని గురించి వ్రాసివుంది. నా కెవరో చెబితే నేను వ్రాశానుగాని నేను స్వయంగా చూడలేదు అని ఆ చౌకీదారుకూడా జడ్జీకోర్టులో చెప్పాడు.

1942 ఆగస్టు నెల 30 తేదీన బీహారులో మాంఛీరు జిల్లా శోహీయరు గ్రామంవద్ద నీళ్లతోనిండివున్న వక స్థలంలో యీ విమానం కూలింది. అక్కడ నీళ్లు అయిదు అడుగులలోతుగా వున్నాయి. వైమానికులు ముగ్గురున్నూ తుపాకులను పట్టుకొని విమానంమీద కూర్చున్నారు. కొందరు పడవలను తీసుకొనివచ్చి వీరిని ఆ పడవలలో యెక్కించి తీసుకొనిపోయారు. తరువాత వీరిజాడ తెలియలేదు. వీరి శవాలుకూడా కనబడలేదు. అని మొదటి రిపోర్టులో వుంది.

ఈకేసు కేవలం నిరాధారమయింది. ముద్దాయిల నందరినికూడా వదలివేయవలెను. అని జడ్జీవు త్తరువు చేశాడు.

తుపాకులను పిస్తోళ్లను వశపరచవలెను

దుర్గి, మే 16:—

పైనికశాఖవారికి ఫిరంగులు, తుపాకులు, పిస్తోళ్లు మొదలైన ఆయుధాలు కావాలి గనక ఆ సాములో లైసెన్సును పొందినవారందరున్ను తమ వద్దనున్న ఫిరంగులు తుపాకులు పిస్తోళ్లు రివాల్వరులు మొదలైనవాటినన్నిటిని 48 గంటలలోగా తనకు వశపరచవలెనని గోల్వారా డిప్యూటికమీషనరు అందరికిన్నీ నోటీసులను పంపాడు. (యు. ప్రె.)

ఊరేగింపులో చేరినవారి అరెస్టు

పాట్నా, మే 16:—

ఈనెల 16 వ తేదీని పాట్నాలో జరిగిన ఊరేగింపులో వున్నవారిలో నలుగురిని పోలీసువారు అరెస్టుచేశారు.

సమష్టి జుర్మానా

బీహారు ఉత్తరభాగంలో చాంపరాను జిల్లాలో కెసారియా తాలూకాలో రెండు గ్రామాలమీద బీహారు గవర్నరు 10860 రూపాయలు సమష్టి జుర్మానా విధించారని ప్రకటింపబడినది.

ఊరేగింపులో అరెస్టు

ఈ నెల 15 వ తేదీని సూరతులో వాడిఫాలియా అనే పేటలో వూరేగింపు జరిగింది. ఆ వూరేగింపులో వున్నవారిలో ముగ్గురిని పోలీసువారు అరెస్టుచేశారు.

కలకత్తా మేయరుకు విందు

కలకత్తా, మే 16:—

ఇండియాలో హిందువులున్ను ముస్లిములున్ను అయికమత్యంతో కలిసివుండేటట్లు చేసేగాని భారతదేశానికి సంపూర్ణస్వాతంత్ర్యం రాదు. అని కలకత్తా మేయరు సయ్యదు బదురుద్దోజాగారు చెప్పారు. వీరి గౌరవార్థం కలకత్తాలో గ్రాండు హోటేలులో యీవారి మధ్యాహ్నం బెంగాలు కొన్సులు సభ్యుడు ఖానుబహదరు మహమదుజానుగారు విందుచేశారు. ఆ విందు సభలో మేయరును అభినందిస్తూ చాలమంది మాట్లాడారు. వారికి కృతజ్ఞతను తెలుపడంలో మేయరు పైని తెలిపినరీతిగా చెప్పారు.

సర్ తేజబహదరు సప్రూగారు

అలహాబాదు, మే 16:—

రైటు హానరబుల్ సర్ తేజబహదరు సప్రూగారు నిన్నరాత్రి లక్నోనుంచి శ్రీనగరుకు బయలుదేరారు. వీరు శ్రీనగరులోవున్న రోజులలో కాశ్మీరు మహారాజుగారికి అతిథిగావుంటారు. జూలై నెలాఖరులోగా సప్రూగారు అలహాబాదువస్తారు.

అంబేద్కరుగారి సూచనను అన్ని పార్టీలవారున్ను ముఖ్యంగా బ్రిటను దొరతనంవారున్ను అధికమైన శ్రద్ధతో పరిశీలించవలెను. హిందువులున్ను ముస్లిములున్ను పూర్తిగా యేకీభవిస్తేగాని యిండియాకు పూర్ణస్వాతంత్ర్యమును యియ్యడానికి వీల్లేదనే పిడివాదమును బ్రిటను దొరతనమువారు వదలుకోవలెను.

స్థానిక వార్తలు

మద్రాసు గవర్నరు

మదరాసు, మే 17:—

మద్రాసు గవర్నరు సర్ ఆర్థర్ హోప్ గారు ఇవాళ ఊటీనుంచి వచ్చారు.

శ్రీ కొంతిరామమూర్తిగారు

గవర్నరు అడ్వయిజరు శ్రీ కొంతిరామమూర్తిగారు నిన్న ఉదయం ఊటీనుంచి మద్రాసుకు తిరిగివచ్చారు.

ఉద్యోగ వార్తలు

మహమ్మదల్లీ సాహెబుగారు అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటుకు మూడు నెలలు సెలవుయివ్వబడెను. శ్రీ కె. జగన్నాథరావు జిల్లా వ్యవసాయశాఖాధికారికి ఏప్రేలు 22 నుండి రెండునెలలు సెలవు యివ్వబడెను.

శ్రీ వి. కె. సుబ్రహ్మణ్యమొదలయ్యారు అసిస్టెంటు కాటన్ స్పెషలిస్టు (ఆగోని) గారు తంజావూరుజిల్లా వ్యవసాయశాఖాధికారిగ నియమించబడిరి.

నోటీసు

ఎం. & ఎస్. ఎం. రైల్వే.

ఈ రైల్వే తాలూకు స్థలములందు జరుగు ఉత్సవములకు, వేడుకలకు పోవు యాత్రికుల సౌకర్యార్థమై, యుద్ధపరిస్థితుల మూలముగా స్పెషల్ ట్రెయినులు యేర్పాటు చేయుటకు వీలుకాదని రైల్వే కంపెనీవారు విన్నవించుచున్నారు.

టెండరు నోటీసు

తిరుమలై తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

శ్రీరుత్తని దేవస్థానం పడమర డివిజన్

సరిహద్దులలో పోలింగురుకు దాదాపు 8 మైళ్ల దూరాన నున్న అయ్యనేరి కొండం నుంచి మొదలుకొని, సెగనలతూర్ చెరువు సప్లయి కాలువలోపూడికతీయుటకు తిరుపతి, టి. టి. దేవస్థానము కమీషనరుగారిచే, సీల్డు టెండర్లు ధూప్లికేటుగా కోరబడుచున్నవి. దిగువ తెలిపిన ప్రకారం సదరు కాలువకు కాలంగు సెక్షనులు కలవు. టెండర్లు 25-5-43 తేదీ సాయంత్రం 5 గంటలవరకు తీసుకొనబడి 26-5-43 తేదీన మధ్యాహ్నం 3 గంటలకు తెరవబడును. ప్రతి సెక్షనునకు యెంతట తెలియపరిచిన అంచనా మొత్తములో 5% ధరావతు మొత్తము ప్రతి టెండరుతో చెల్లించవలెను. ఒకటి లేక ఎక్కువ సెక్షనులకు టెండర్లు పెట్టుకొనవచ్చును. కాని ప్రతి సెక్షనుయొక్క టెండర్లు విడివిడిగా విచారింపబడును. మిగతా టెండరు షరతులు, ప్లానులు, తదితర వివరాలు, తిరుపతి దేవస్థానం ఇంజనీరుగారి ఆఫీసునందు, ఆఫీసు పనిచేయు అన్ని రోజులలో, మధ్యాహ్నం గం. 12 ల నుంచి, సాయంత్రం గం. 6 ల వరకు చూచుకొనవచ్చును.

	అంచనా మొత్తం
1-వ సెక్షను-అయ్యనేరి కొండం మొదలుకొని 4,290 అడుగులు	రు. 5,075
2-వ సెక్షను-4,290 అడుగుల మొదలుకొని 7,920 అడుగుల వరకు	రు. 5,025
3-వ సెక్షను-7,920 అడుగులు మొదలుకొని 11,220 అడుగుల వరకు	రు. 2,990
4-వ సెక్షను-11,220 అడుగులు మొదలుకొని 17,820 అడుగుల వరకు	రు. 4,195

తిరుపతి, 13-5-43. } బి. వి. శ్రీహరిరావునాయుడు, కమీషనరు.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి.
ప్రకటన
భైషధములను తయారుచేయు
దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అంద

ఉచితము

నెలకు రూ. 775/-లు గణించుకోండి

నెలకు రూ. 775/-లు గణించుకోవాలనుకునేవారు, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంపాదించుకొనండి 6 తులాల ఫ్రెంచిగోల్డు ఒకజత ఫాన్సీగా జాలు, ఒకజత చెవిపోగులు, కొత్తమోస్తరు ఉంగరాలు వెండి కాపులుగా వంటబడును ఉచితం. వివరములకు మరియు ఏజన్సీలకు ఉచితం. వివరములకు A(2-6)

THE ALLIED TRADERS,
(A. P.) P. B. 201, Lahore.

స్వామీస్ బాలజీవన్ పసిబిడ్డలు ఈ ఉడుకు తాపపు తాకిడిని తట్టుకోగల్గుటకు స్వామీస్ బాలజీవన్ ఇవ్వండి.

వారిని సౌఖ్యపెట్టండి.

1 ఔ॥ రు 0-7-0 4 ఔ॥ రు 1-6-6.

అశ్విన్ కుమార్ ఫార్మసీ
నర్సాపురం.

ఆ విందు భోజనం
మీ కడుపులో బాధవల్ల మానుకోవలసిన అవసరంలేదు.

పండుగలలోను, శుభకార్యాలలోను, మధురమైన పదార్థాలను తిని, కడుపులో నొప్పివల్ల భయం దక్కకుండా పోకుండా పుండేటందుకు శ్రద్ధతీసుకోవాలి. భోజనానంతరం కడుపులో మంట, ఉబ్బరము, లిగబట్టినట్టుండుట, యిత్యాదులు, కడుపులో చేరిన అమ్లంవల్లనే కలుగునవి. అది అజీర్ణాన్ని పుట్టిస్తుంది. బైసురేటెడ్ మగ్నీషియా, 'Bisurated' Magnesia ఆ అమ్లాన్ని పోగొట్టి, బాధను ఆపివేస్తుంది.

యెర్నుదు బగ బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia దూర్లం లేక బిళ్లలనీసా నోరదానిని గాని ఇంటర్లో పుంచుకొనడం మంచిది. కెమిస్టులందరివద్దను, బజారు వర్తకులందరివద్దను దొరకును. 816.

బైసురేటెడ్ మెగ్నీషియా

వారమున కొకసారి శిరోజములను శుభ్రపరచుటకు నిబంధనలు

అర్యులారా, మీరు గ్రహించవలసిన అమూల్యమగువిషయము ఇదిగో!



1 ఒకసీసా టాంకో కొబ్బరనూనె షాంపూను కొనుడు (స్వల్పకాల నేడేకొనుడు.)

2 వెంట్రుకలను మర్దన చేయుడు.

3 నురుగు సమృద్ధిగా లభించువరకు షాంపూను ధారాళముగా పట్టించుడు. శుభ్రమైన నీటితో కడుగుడు. వెంట్రుకలను ఆరనిండు.

4 బ్రష్‌తో తుడిచి వెంట్రుకలను దువ్విన మీదట దాని ఫలితమును మాని ఆనందించుడు.

టాంకో కొబ్బరనూనె షాంపూ మీ వెంట్రుకలను మృదువరచును, గట్టిపరచును. మెరుగు నిచ్చును. ఎల్లప్పుడు వాడుడు. అన్ని గొప్ప అంగళ్లలో దొరకును.

సీసా మూతిపద్దనున్న నారింజ, బంగారువర్ణములు కలిగిన సీలు చూచుకొన్నచో యితర మాదిరీలకు మోసపోరు.

టాంకో
కొబ్బరనూనె షాంపూ

టాంకో లేక్స్ డిపార్టుమెంటు, మదరాసు అందు సికింద్రాబాదు.

దితాతా ఆయిల్ మిల్స్ కం॥ లి॥ తాతాపురం బొంబాయివారిచే తయారుచేయబడినది.

గుంటూరు పురపాలకసంఘపు

పంచమా వార్షికోత్సవము

గుంటూరు, మే 15:—

గుంటూరు పురపాలకసంఘ పంచమ వార్షికోత్సవము, గుంటూరు పురపాలకసంఘపు ఆవరణములో నిన్నసాయంకాలము, కాకినాడ పురపాలక సంఘాధ్యక్షులగు శ్రీయుత పైడా వెంకటనారాయణ సుప్పగారి అధ్యక్షతక్రింద అత్యంతవైభవముతో జరుపబడెను. ప్రత్యేక ఆహ్వానముపై శ్రీయుత కే రామకృష్ణయ్యచౌదరిగారు మాజీమ్యునిసిపల్ కమిషనరు హాజరైరి. సభకు పురప్రముఖులనేసులు విచ్చేసి యుండిరి.

కార్యదర్శి చారిత్రకము

సభకు పూర్వము గుంటూరు పురపాలక సంఘపు మాజీ అధ్యక్షులు శ్రీయుత పాత్తూరి లక్ష్మయ్య పంతులుగారు, గుంటూరు పురపాలకసంఘపు మాజీ కమిషనరు శ్రీయుత కే రామకృష్ణయ్యచౌదరి (ప్రస్తుతము కాకినాడ మ్యునిసిపల్ కమిషనరు) గారి ఛాయాపటమును, పురపాలక సంఘపు కార్యాలయములో బహూర్గత మొనర్చిరి. శ్రీ పంతులుగారు చౌదరిగారి సేవను గూర్చి ప్రశంసించిరి.

ఛేర్మెను ప్రశంస

ప్రార్థనతో వార్షికోత్సవము ప్రారంభింపబడెను. శ్రీయుత రేకపల్లి భాస్కరరావుగారు సబుకమిటీవారిచే తయారుచేయబడిన నివేదికను చదివిరి. పైసబ్‌కమిటీవారు ఛేర్మెను రా॥ బి॥ తెల్లాకుల జాలయ్యగారి పరిపాలన చాల సంతృప్తికరముగా నుండెనని తమ నివేదికయందు తెలిపిరి.

తరువాత శ్రీయుతులు పాత్తూరి లక్ష్మయ్యపంతులు (మాజీ ఛైర్మను) నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావు బార్-ఎట్-లా బి. వి. పున్నయ్య ఎం. ఎల్. సి గుంటూరు పురపాలకసంఘపు అధ్యక్షులైన రా॥ బి॥ తెల్లాకుల జాలయ్యగారి పరిపాలన చాల సంతృప్తికరముగ నున్నదని ప్రశంసించుచు మాట్లాడిరి.

శ్రీయుత మాడభూషి వేదాంత నరసింహాచార్లు (అడ్వకేటు) గారు ఈవార్షికోత్సవము యేర్పాటుచేసినందు కభినందించుచు, ప్రస్తుత మునిసిపల్ సంఘపు జీవనము సలహాదార్ల పరిపాలనలో పొడిగింపబడినది కాబట్టి ఈసంఘానికి ప్రజల ఆమోద మేమాత్రము లేదనియు, కావున ప్రజల సదభిప్రాయములకు పురపాలకసంఘము పాత్రులుకావలెనని నుడివిరి.

శ్రీయుత సంకా పూర్ణచంద్రరావుగారు పురపాలకసంఘ సభ్యులు) శ్రీయుత జాలయ్యగారి పరిపాలనను ఖండించుచూ, పట్టణమునకు కావలసిన చిన్న పనులను పొత్తిగా మునిసిపాలిటీవారు చూడడము లేదనిచెప్పిరి.

శ్రీ॥ రా॥ బి॥ తెల్లాకుల జాలయ్యగారు బదులుచెప్పుచు, శ్రీయుత సంకా పూర్ణచంద్రరావుగారు గావించిన ఆరోపణలు నిరాధారమని చెప్పుచు తాము ప్రజాసేవ చేయ సంకల్పించుకొనియున్నట్లు తెలిపిరి.

అధ్యక్షులవారు తన్ను ఆహ్వానించినందుకు వందనమర్పించి ప్రతి పురపాలక సంఘము యిటువంటి వార్షికోత్సవం యేర్పాటుచేసి ప్రజలకు తాము చేసిన పనులను తెలియజేయవలెనని నుడివిరి.

శ్రీ వడ్డూరి అప్పయ్య (పురి సభ్యులు) గారి వందనములతో సభ ముగిసెను.

రాత్రి "బృందావనము" హోటలులో శ్రీ రా॥ బి॥ జాలయ్యగారు, పైడా వెంకటనారాయణగారికి మునిసిపలు సభ్యులకు పురప్రముఖులకు విందొసంగిరి. (స్వ. వి)

ఏలూరు సూరులో పూజగొల్లల మహాసభ

పత్తికొండ, మే 13:—

ఈనెల 7-8-9 తేదీలయందు పైగ్రామమున శ్రీయుత యోగీశ్వర నరసింగరావుగారి అధ్యక్షతక్రింద గొల్లమహాజనసభ జరిగెను. ఈసభకు 18 గ్రామాలనుండి కులస్థులు వారెల్ల వచ్చిరి. సుమారు 200 గురు ప్రజలు కలసి సభలో తమ సంఘాభివృద్ధికి సంబంధించిన కొన్ని తీర్మానములను గావించిరి. (స్వ వి.)

గుంటూరుజిల్లాలో కలరా

నిడుబ్రోలు, మే 13:—

ఇచ్చటకు సమీపగ్రామములగు నందూరులో మూర్తుకి కలరాతగిలి ముగ్గురు చనిపోయిరి. గరికపాడులో 20 మందికి తగిలి 6 గురు చనిపోయిరి. పెదనందిపాడులో 8 మందికి తగిలి 2 గురు చనిపోయినట్లు వ్యాధి ప్రబలకుండా హెల్తు డిపార్టుమెంటువారు తగుచర్య తీసుకొనుచున్నట్లు తెలియజేయుచున్నారు. (స్వ. వి)

అవనిగడ్డ వార్త-ఒక సవరణ

ది 12-5-43 తేదీగల ఆంధ్రపత్రికలో "అవనిగడ్డలో పాఠశాలస్థాపన" అను శీర్షిక 2 వ పేరాలో "శ్రీ తంగిరాల వీరరాఘవయ్యగారు "సూపరింటెండెంటు ఆఫ్ బ్రాంచెస్ నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సుకంపెనీ" అనుటకు మారు "నేషనల్ ఇన్సూరెన్సుకంపెనీ" అని చదువుకొనవలెను.

మదరాసు విశ్వవిద్యాలయం

ప్రాచ్యబిరుదపరీక్షాఫలితాలు

మద్రాసు, మే 17:—

శిరోమణి

ప్రిలిమినరీ:—59 166 167 168 171 328 to 331 333 to 339 341 342 343 348 464 466 468 to 472 538 540 544 1071 1074 1152 to 1172

ప్రిలిమినరీ ఫైనలు

3 వ తరగతి:—349 785.

ఫైనలు

1 వ తరగతి:—1179 1185 1189.

2 వ తరగతి:—172 350 356 359 363 546 600 796 799 1175 1180 1186 1187 1188 1190 1191 1194.

3 వ తరగతి:—173 174 175 177 351 to 354 360 361 362 547 549 598 601 to 608 610 788-798 1176 1177 1178 1182 1192.

విద్వాన్

ప్రవేశపరీక్ష:—2 3 4 62 114 115 178 180 181 182 184 186 to 189 192 193 194 196 197 199 201 202 203 205 to 208 210 to 2 6 218 220 222 to 227 367 to 370 372 373 478 479 481 483 484 485 487 611 to 615 615-A 617 620 624 626 to 630 632 633 635 639 641 to 644 646 649 650 652 653 654 657 658 800 802 803 805 to 808 811 to 814 816 to 823 827 828 830 832 833 834 833 838 to 841 843 844 846 847 849 to 853 855 858 860 863 865 866 870 877 879 880 883 884 885 886 888 to 897 900 901 903 905 908 911 912 913 915 918 919 1084 1086 1087 1198 1199 1200 1203 1206 1208 1209 1211 1214 1216 to 1222 1363 1365 to 1358 1370 1371 1373 1374.

రెస్యులేషను 7 ఏ

ప్రిలిమినరీ:—229 233 382 490 492 493 496 497 498 1088.

ప్రిలిమినరీ ఫైనలు

2 వ తరగతి:—274.

3 వ తరగతి:—273.

ఫైనలు

2 వ తరగతి:—250 283.

3-వ తరగతి:—279 282 429 514 522 570 571.

రెగులేషన్ 7-బి.

ప్రిలిమినరీ:—9 13 to 18 21 25 63 64 66 to 70 1 6 117 120 121 123 236 237 239 385 386 389 392 397 399 402 403 404 407 410 412 414 415 417 418 423 501 502 506 557 562 563 566 659 to 668 671 672 675 680 to 683 685 688 to 691 693 694 696 698 700 701 924 1093 1095 1098 1102 1104 1105 1108 1109 1110 1112 1224 1226 1227 1229 1231 1235 1240 1242 1243 1377 1379 1380.

ప్రిమినరీ ఫైనలు

2-వ తరగతి:—76 511 743 1122 1277 1278.

3-వ తరగతి:—30 31 75 77 80 126 128 129 277 740 741 1117 1120 1121 1123 1274

ప్రిలిమినరీ భాగంలో మాత్రం ఉత్తీర్ణులు:-32 127 425 426 738 739 742 10.6.

ఫైనలు

1 వ తరగతి:—789

2 వ తరగతి:—35 36 88 135 288 290 455 456 457 744 748 749 752 761 768 772 1126

3 వ తరగతి:—33 34 37 39 40 41 43 45 81 82 84 85 87 90 91 130 132 133 136 285 286 287 294 431 432 433 437 441 to 444 448 450 452 453 454 524 527 528 574 575 576 578 581 745 746 747 750 753 to 756 758 760 762 to 766 769 776 1017 1018 1127 1128 1130 1132 to 1136 1141 to 1146 1283 1284 1286 to 1289 1295 1390 1391.

రెస్యులేషను 7 (సి)

2 వ తరగతి:—92.

పి. ఓ. యల్ పరీక్ష

461 780 1062 1360 1361 సంఖ్యల వారి ఫలితాలు తరువాత ప్రకటింపబడును. మిగిలినవారు తప్పిపోయారు.

బి. ఓ. యల్. డిగ్రీ పరీక్ష

1 వ భాగం ఇంగ్లీషు

3 వ తరగతి:— 8 9 10 20 27 29 31 32 40 42 43 44 45.

3 వ భాగం

2 వ తరగతి:— 4.

3 వ తరగతి:— 5 14.

ఈ క్రింది రిజిస్టరు నెంబర్లవారి ఫలితాలు తరువాత ప్రకటింపబడును. 11 12 16 17 18 23 24 25 27 34 37 39 49 52 53 55.

ఎల్. టి. పరీక్ష

2 వ తరగతి:—4 10 12 14 15 21 28 50 53 55 66 92 99 114 115 150 158 165 175 199 226 246 256 258 260 263 275 295 296

3 వ తరగతి:—2 3 5 7 9 11 13 16 18 22 23 25 27 29 31 33 35 37 41 43 45 46 48 49 54 58 59 61 65 68 76 78 80 88.

90 93 95 100 to 108 110 to 113 116 to 118 120 123 125 to 133 137 139 142 143 145 to 148 151 to 154 156 157 161 162 164 166 to 169 171 to 174 177 to 185 188 189 191 193 to 196 198 200 201 203 to 215 2 7 218 221 237 239 to 239 241 to 245 247 to 255 259 261 262 264 to 273 276 278 to 280 284 to 287 289 to 294 297 to 302 304 to 307 309 311 to 313 8.7.

శ్రీ గద్దె రంగయ్యనాయుడు అభ్యర్థిత్వము

బలపరుపవలసిన ఆవశ్యకత

కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ప్రకటన

మద్రాసు, మే 17:—

తమిళరాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ఇల్లా ప్రాస్తున్నారు.

శ్రీ సత్యమూర్తిగారిస్థానానికి కేంద్ర శాసనసభకు జరిగే ఉపఎన్నికకు ఇద్దరు అభ్యర్థులు పోటీచేస్తున్నారు. అందు కాంగ్రెసు నిర్భర శ్రీ రంగయ్యనాయుడుగారొకరు. ఆయన నెగ్గి తీరాల్సిందే

ఈ స్థానానికి కాంగ్రెసు పోటీ చెయ్యదనునా ఖరారు అనిగాని, రంగయ్యనాయుడుగారిని పెట్టాలా ఇంకోనిని నిలబెట్టి ఉండాలా అనిగాని తర్కించవలసిన తరుణం ఇది కాదు. ఎన్నికకు పోటీ చెయ్యుటానికి, వరించబడిన అభ్యర్థికి కారాగారములందున్న కాంగ్రెసు నాయకులు అధికారముద్ర నిచ్చేశారు

దేశంలో ప్రతిష్టంభన తీవ్రతమౌ, ఆహార సమస్యనూ ఎరుగనివారు లేరు. మన ప్రజల దుస్థితి విషయంలో మాకేమన్నట్లూరుకోవడం కోసి నాశనాన్ని వరించినట్లేయనును. శత్రు అపాయాల లోలగించడానికి దేశంలోని అవష్టంభన పరిష్కారానికి జాతీయ ప్రభుత్వస్థాపనయే చక్కని పరిష్కారమని అంద రంగీకరించినదే. కాంగ్రెసు లేనిదే జాతీయప్రభుత్వం ఏమిటి? మన దేశనాయకులను ఖైదులలో బంధించి నిరంకుశప్రభుత్వం ఒక్క అడుగుకూడా కదలనని భీష్మించుకు కూచుంది. మన దేశాన్ని రక్షించాలంటే ప్రజలంతా ఏకకంఠంతో ఆందోళనచేసి మన నాయకులను ఖైదులోంచి విడిపించెయ్యాలి.

అల్లాంటి దేశభక్తులందరకు ఈ ఎన్నిక చక్కని అవకాశాన్నిచ్చింది. ఈ ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించి ప్రజలంతా ఈ మహాసంస్థ అందను నిలచియున్నారని వెల్లడిచెయ్యాలి. ఫాసిస్టు వెల్లువ నరికట్టడానికి దేశరక్షణకు జాతీయ ప్రభుత్వ స్థాపనకు కాంగ్రెసు నాయకులు సుముఖులు. ఈ విషయాన్ని గాంధీజీ విస్పష్టంచేసి యున్నాడు. పైగా అల్లరులతో కాంగ్రెసుకు సంబంధం లేదన్నాడు. కాంగ్రెసు అభ్యర్థి విజయమే కాంగ్రెసుఆదర్శాల విజయం. అల్లాంటి సందర్భంలో ఉపసంహరించుకొన్న అభ్యర్థులంతా అభివందనీయులే. జస్టిసుపార్టీ అభ్యర్థి మాత్రం ఇక కాంగ్రెసుకు ఎదురుగ నిలబడియున్నాడు.

కాంగ్రెసు అభ్యర్థి రంగయ్యనాయుడుగారికి ఓట్లను అత్యధికంగా ఇచ్చి విజయుణ్ణిచెయ్యమని కమ్యూనిస్టుపార్టీ తరపున ప్రార్థన.

వ్రతచారి శిబిరం

చెన్నపురి, మే 17:—

మైలాపూరు వై. ఎం. ఐ. ఎ.లో నిన్న సాయంత్రం న్యా॥ చంద్రశేఖర అయ్యరుగారు వ్రతచారి తర్ఫీదు శిబిరాన్ని ప్రారంభించారు. న్యా॥ పతంజలిశాస్త్రిగారు ఆంధ్రులు ఈ ఉద్యమానికి బలం ఇవ్వాలన్నారు. కె. సంజీవకామత్ గారు నివేదిక సమర్పించారు. డా. నారాయణస్వామినాయుడుగారు ఉద్యమ ప్రాధాన్యాన్నిగూర్చి మాట్లాడారు. మునవాళచౌదరిగారి అభివందనాలతో సభముగిసింది.

హిందూస్తాన్ స్కౌటుసమితి

పండిత శ్రీ రాంబాయ్‌గారి అధ్యక్షతను హిందూస్తాన్ స్కౌటుసమితి నేషనల్ కౌన్సిలుసమావేశం అలహాబాదులో ఈ నెల మొదటివారంలో జరిగిందనీ, అన్ని రాష్ట్రాలలో ఒకేవిధానం అమలుపరచటానికి స్త్రీ కుమారి స్కౌటుశిక్షణ ఇవ్వడానికి నిశ్చయించారని మద్రాసుసమితి కార్యదర్శి వ్రాస్తున్నాడు.

ఫెడరల్‌కోర్టు కొత్త న్యాయమూర్తి

న్యూఢిల్లీ, మే 16:—

పాట్నా హైకోర్టు న్యాయమూర్తి గౌ॥ న్యా॥ రౌలందుగారు 1943 సం॥ మే 25 తేదీ నుండి ఫెడరల్ కోర్టు అక్టింగ్ న్యాయమూర్తిగా నియమింపబడెనని ఇండియా ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మే 17:—

(521 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

కొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం	
,, ,, ,,	96-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు	
గలది 1-కి చెక్కురకం	180-0-0
ఎక్సుపెల్లర్	190-0-0
కొబ్బరికాయనూనె 88 పౌనులు గల	
డబ్బా 1-కి	17-12-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు	
బర్ ఇంగ్లీషు కాండి 500 పౌ	
నులు గలది 1-వ రకం	225-0-0

చక్కెర

కాన్పూరు	43-7-6	43-11-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 17 — 1-0 గం

పవరను 1-కి	(టాపు నర)	66-8-0
పవరను 1-కి	(చిల్లర ధర)	66-12-0
పెట్లా బంగారు	(తులం)	95-10-0
గోల్డు మూసా తులము 1-కి		94-0-0
సీమవెండి తులము 100-కి (రేడి)		137-0-0
వెండి తులం	1-కి	1-6-8

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, మే 17:—

జపాను పట్టువలె కనబడునూలు	
(5 పౌనుల కట్ట) రు. అ. పై.	
64/2 నిప్పాన్ చలవరకం	50-0-0
జపాను రెయాన్ నూలు (సింగిలు)	
(10 పౌనుల కట్ట) 150 (ఏ) స్టాకులేదు	
(150 నెం. 1) జోతి ,,	
2/150 స్టార్ పిలిఫెంటు (10 పౌనులు)	
జపాను రెయాన్ నూలు	స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10	
పౌనులకట్ట) బూడిదరంగు	31-0-0
40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదరంగు	23-12-0
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	39-12-0
80 నెం (5 పౌనులు)	[illegible]0-0-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
మదరాసు ధరలు	
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	స్టాకులేదు
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	30-0-0
40 నెం రంగవిలాస్ (10 పౌ)	స్టాకులేదు
40 నెం కామధేను (10 పౌను)	46-7-0
40 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	41-0-0
60 నెం కొతారి	39-4-0
60 నెం ఇతర రకాలు (5 పౌ)	38-8-0
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	38-14-0
80 నెం. పయనీరు (5 పౌనులు)	స్టాకులేదు
80 నెం.	63-0-0
100 నెం. పయనీరు ,,	స్టాకులేదు
,, ,, ఇతర రకాలు	,,
28 నెం (10 పౌ)	36-0-0
30 నెం ,,	38-12-0
32 నెం ,,	40-0-0

రైళ్ల రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే

బండ్లపేరు	బయలుదేరువేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	సా. 5 20	ఉ. 8 50
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ. 7 40	రా 7 35
కుర్డూరోడు ప్యాసింజరు	రా. 7 40	ఉ. 12 10
వాల్తేరు ప్యాసింజరు	ఉ. 8 50	రా. 7 15
బొంబాయి మెయిలు	సా. 6 35	ఉ. 6 40
,, ఎక్స్‌ప్రెస్	ఉ. 7 30	సా 7 50
రేణిగుంట ప్యాసింజరు	—	ఉ. 9 50
బెంగ్లూరు మెయిలు	రా. 8 15	ఉ. 6 20
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ. 10 35	మ. 4 40
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ. 6 0	రా. 10 0
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9 5	ఉ. 6 0
అరక్కోణం ప్యాసింజరు	సా. 5 30	—

యస్. ఐ. రైల్వే సెంట్రల్

నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 8 0	ఉ. 6 55
మల-కొ. ఎక్స్‌ప్రెస్	రా. 7 10	ఉ. 7 18
ఎగ్మూరు		
ఇండోసీలోనుఎక్స్‌ప్రెస్	రా. 8 15	ఉ.7 40
షెనోయ్‌కోటప్యాసింజరు	ఉ. 6 20	రా. 7 25
మధుర పార్సెల్-ప్యాసిం	రా. 10-45	ఉ.6-45
కార్డులైను		
తిరువన్నామల్లి ఫా॥ ప్యా॥	—	సా. 4 0
తిరువేంద్రంఎక్స్‌ప్రెస్	రా. 7 30	ఉ. 7 5
ధనుష్కోటి ఫా॥ప్యా॥	ఉ. 10 15	మ. —
బీచి		
కాంజీవరం ప్యాసింజరు	సా. 5 55	ఉ. 9 24

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్‌ప్లనేడ్, - - మద్రాసు.



జఠరశూలయందు హార్లిక్సుయొక్క యుపయోగము

జఠరశూల (గాస్ట్రైటిస్) పెండలను జీర్ణకోశ సంబంధమైన వ్యాధులందు జబ్బుస్థితిలోనున్న జఠరమునకు శ్రమకల్పించక శరీరమును పోషించుట యనునది యొక పెద్దసమస్య.

ఈ పరిస్థితులలో ఘనపదార్థముగానున్న యాహారమును తీసికొనుట విషయమై పట్టి యాలోచనకూడ పనికిరాదు. ద్రవరూపములైన చాల పదార్థములుకూడ కడుపు లోపలిభాగమును రేపి, బాధను వాంతులను కలుగజేయును.

కాని వాచియున్న జఠరము నమోఘముగా సుఖశాంతి నొందించు ఆహారమొకటికలదు. ఆ ఆహారమే హార్లిక్సు. సర్వవిధములైన అజీర్ణ వ్యాధులందు డాక్టర్లు దీనినే వాడుమని సలహా నిచ్చెదరు. ఏలనన, హార్లిక్సు ఎంతో సులభముగా జీర్ణమగు బలవర్ధకమైన ఆహారము. హార్లిక్సు పరిపూర్ణమైన ఆహారము. హార్లిక్సు పోయిన ఆకలిని తిరిగి కల్పించును. నీరశించిన రక్తప్రవాహమునకు బలమును శక్తిని కలుగజేయును. మీకు వాడుకగా సరకు నిచ్చు కెమిస్టునుగాని, దుకాణదారునిగాని హార్లిక్సుకొరకు అడుగుడు.

హార్లిక్స్ స్వస్థతను వేగిరపరచును

ఆరోగ్యంగా వున్నపిల్లలే సుఖప్రదంగా జీవించగలరు

మీ బిడ్డతన జీవితంలో సుఖంగా వుండటానికి మంచి ఆరోగ్యంగా వుండాలి. అతను, నీరసంగాను, కృశించి వుంటే, నేటినుంచే అతనికి వాటర్‌బరీస్ కాంపౌండు యివ్వండి. అతను త్వరలో, చలాకీగాను, బలిష్టంగాను, దృఢంగాను వుంటాడు.

వాటర్‌బరీస్ కాంపౌండు నిస్సందేహ బలవర్ధక ఔషధము. ఆకలిని నిగ్రహశక్తిని వృద్ధిచేసి, అశక్తతను పోగొట్టి, చేతనత్వమును వృద్ధిచేస్తుంది.

అది రుచిగా వుండడంచేత పిల్లలకు చాల యిష్టంగా వుంటుంది.

రెండుసైజులలో దొరకును
8 ఔన్సులు, 16 ఔన్సుల సీసాలు

దేహదార్ఢ్యము కొపాడుటకు

వాటర్‌బరీస్ కాంపౌండు

గుఱ్ఱం మార్కు అమ్మాదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.

అమ్మాదాంజన్ డిపో, బెజవాడ కిటి.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.

ఆంధ్రదేశ వార్తలు

వెనుకొండ

మే 12:—ఈ డివిజన్ డిప్యూటీ కలెక్టరు శ్రీ ఎ. ఆర్. రాజరత్నం బి. ఎ. గారిని సబ్ డివిజన్ డి॥ కి॥ గా మార్చినారు వీరి స్థానమునకు శ్రీ ఎ. యస్. నాయక్, ఐ. సి. యస్. గారిని సబ్ కలెక్టరుగా వేసినారు. (స్వ. వి.)

అనకాపల్లి

మే 13:—ఆంధ్రులలో ప్రథమముగా ఆక్టుయరీ డిగ్రీ పొందిన ఆంధ్ర యిన్సూరెన్సు కంపెనీ అసిస్టెంటు సెక్రటరీ శ్రీ డి. యస్. సుబ్రహ్మణ్యం పంతులుగారు అనకాపల్లి దయచేసిన సందర్భములో వారి గౌరవార్థము శ్రీ కడిమిశెట్టి శ్రీరాములు శ్రేష్ఠిగారు అల్పాహారవిందు గావించిరి. (స్వ. వి.)

చీరాల

మే 13:—కడచిన 40 దినములనుండి రామాయణమును హరికథగ చెప్పుచుండిన శ్రీ హరికథా కేసరి నుద్దంటి ఉమాకాంతం భాగవతులు గారికి గ్రామస్తులు నిన్నటిదినం సభజరిపి వెయ్యిన్ని నూటపదహారు రూపాయల బహుమతితోసగి సత్కరించిరి. ఆ సభకు శ్రీ రావుల లోకనాథంగారు అధ్యక్షత వహించిరి. (స్వ. వి.)

నంద్యాల

మే 12:— శ్రీ శంకరజయంతి యినటి శ్రీ మహానందీశ్వర దేవాలయమునందు ఆదివారం రోజున జరుపబడెను. యీ సందర్భమున నాటి సాయంకాలమున జరిగిన బహిరంగసభలో శ్రీ శ. కరులవారి జీవితమును గూర్చి బ్రహ్మశ్రీ ఫైరజోస్యుల మహానందయ్య, మద్దులపల్లి వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రులుగారు ఉపన్యసించిరి. (స్వ. వి.)

కూర్ల

పెద్దాపురం, మే 18:—

నిన్న రాత్రి కూర్లగ్రామంలో శ్రీ పిట్టూరి బాపిరీడుగారికుమార్తె చి॥ సౌ॥ వెంకట రమణయ్యమ్మను పోమర్రు కాపురస్తులు దేవరపల్లి విజయ భాస్కరరావుకు ఇచ్చి అతి వైభవముగా వివాహము జరిగినది. అనేకమంది బీదజనులకు అన్నదానము చేసిరి. (స్వ. వి.)

శేలప్రోలు

మే 12—నిన్న నేమున గ్రంథాలయ సభ్యుల సమావేశము శ్రీ సుంటక పుల్లారెడ్డి గారి అధ్యక్షతను జరిగినది. నూతన సంవత్సరమునకు శ్రీ బొమ్మారెడ్డి వెంకటేశ్వరరావు గారు అధ్యక్షులుగను, శ్రీ ఆయుర్ల రామసుబ్బారెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగను, శ్రీ తియ్యగూర వెంకటేశ్వర రెడ్డిగారు సహాయకార్యదర్శిగను, మరి ఆరుగురు కార్యవర్గ సభ్యులగను ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

నర్సాపురం

మే 13:— శ్రీ॥ శ్రీ॥ అద్దేపల్లి వెంకటరామన్ బార్. యట్. లా. గారి కుమార్తెను చి. సౌ. మహాలక్ష్మిని శ్రీ॥ శ్రీ॥ తేళ్లూరి బ్రహ్మానందం గారి కుమారుడు (శ్రీ మోతేవారి మనుమడు) చి. సచ్చిదానందరావునకు యిచ్చి యీ గ్రామంలో అతి వైభవంగా వివాహం. శ్రీ ఎ. యస్. శెట్టిగారు జరిపిరి. ఈ సందర్భములో గానసభలు భరతనాట్యములు జరిగెను. (స్వ. వి.)

తిరుపతి

మే 15:—మొన్నటిదినము తిరుపతి పురపాలకసంఘ అవసర సమావేశము జరిగెను. అందులో తిరుపతి దేవస్థానమును కదలచున్న పేష్కార్ శ్రీ సి. అన్నారావుగారి సేవను ప్రశంసించుచు తీర్మానం గావింపబడెను.

చంద్రగిరి సబ్ కలెక్టరు శ్రీ జి. శివానందంగారు ఈదినము తిరుపతి దేవస్థాన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శ్రీ యం. యస్. కోటీశ్వరన్ గారి భాషాపటమును పాఠశాల హాలులో తెరిచిరి. శ్రీ కోటీశ్వరన్ గారు సికింద్రాబాద్ మహోబూబ్ కళాశాల ప్రిన్సిపాల్ గా నియమింపబడిరి. కాన ఈదినము తిరుపతి పౌరులు ఒక వీడ్కోలుపత్రమును సమర్పించిరి. (స్వ. వి.)

రూ. 1,000 పందెం

అద్భుతమైన పరిశోధన

మాజిక్ ఉంగరం (ఉచితము)

ఈ ఉంగరము కనికట్టువిద్య ననుసరించి తయారుచేయబడినది. మానవాతీతమైన పనులెన్నో చేస్తుంది. ఈ ఉంగరాన్ని ధరించిన వారు, తమకోరిక యెంత అసాధ్యమైనదైనా సాధించగల్గుదురు. ఆదిదర్వాళ్లు, కష్టాల నుంచి కాపాడుతుంది. వ్యాజ్యం, ఉద్యోగాలలో జయించి, మితిలేనంతడబ్బు సంపాదింపగల్గుదురు. వెల రు. 1/15 రు. 5 లకు 3, రు. 18 లకు 12. నగుం లేదని బుజ్జగ పుచ్చేస్తే ఖరీదు వాపసు చేయబడును.

ఉచితం:—కేవలం ఉచితం. మందుగా 0-11-0 లు పోస్టులిల్లిళ్లవారికి లేక ఎం. ఒ. ద్వారాగాని పంపిన మొదటి 100 మంది ఖాతాదారులకు ఉచితం. A(2-81)

MOHNI BHANDAR,
P. B. No. 233, (A. P. M.) Lahore.

పలాస

మే 13:—తూర్పు గోదావరిజిల్లా పద్దాపురం వాస్తవ్యులు, యిదివరకు రెండు పర్యాయములు (ట్రైను) మీదనూ ఒక పర్యాయం స్టోలుమీదనూ, మొత్తము మూడుపర్యాయములు కాశీయాత్ర చేసి మరల ఇప్పుడు నాటుదారిని నడచిని, కాశీ ఈశ్వరదర్శనమునకు వెళ్ళుచూ యుండిన యీ దేవులపల్లి రామంగారు నిన్నటి రోజున యిచ్చటకు వచ్చి, అతిశీతసమయవల్ల ప్రాణములు విడిచినారని తెలుపుటకు, చింతిల్లుచున్నాము. (ఒ. వి.)

ఉంగుటూరు

తాడేపల్లిగూడెం, మే 15:—

యీ వూరి మంచినీటి చెలుమలోని తాడేపల్లిగూడెం కొక్కిపురుసుల ఇన్ స్పెక్టరు గారిచే పెంచబడుచున్న చేపలను చోరీగా పట్టుకుని పోయిన షేక్ సూరిగాడు, పోతుగాడు అనువారలకు తాడేపల్లిగూడెం స్టేషనరీ సబ్ మేజస్ట్రేటుగారు 1½ మాసముల కఠినశిక్ష విధించినమీదట, ముద్దాయిలు అపీలు చేసుకొనగా శిక్షను రద్దుచేసి వెరిరు 20/-లు జరిమానాను మాత్రము ధీమవరం డిప్యూటీ కలెక్టరుగారు విధించిరి. (స్వ. వి.)

తాడేపల్లిగూడెం

మే 14:—శ్రీ పి. జేమ్సుగారు (జనరల్ డిప్యూటీ కలెక్టరు) నెల్లూరునకును, కాకుమిల్లి రామయ్య వౌదరిగారు గూడెం (స్పెషల్ డ్యూటీ తహశీలుదారు) పి. సత్యనారాయణగారు, (గ్రెయిన్ పర్చేజింగు తహశీలుదారుగారు,) చెంగల్వచవలపతిరావుగారు (స్పెషనరీ సబు మేజస్ట్రేటు) రంగారావుగారు (అసిస్టెంటు తహశీలుదారు) గాను బదిలీ కాబడిన సందర్భములో నేడు పైవారి గౌరవార్థము గ్రెయిన్ పర్చేజింగు ఆఫీసు భవనములో గొప్ప అల్పాహార విందొసంగబడెను. (స్వ. వి.)

కనుపర్రు

మే 15:—నర్సరావుపేట తాలూకా కనుపర్రు గ్రామంలో ఈ నెల 9, 10 తేదీలలో శ్రీ గాంధీ సారస్వతనిలయముయొక్క రజతవార్షికోత్సవము జరుపబడెను. మొదటి దినము గ్రంథాలయపు ప్రదర్శనమును, వార్షిక సభయు, రెండవరోజు రాత్రి మ్యాజిక్ లాందరు ప్రదర్శనము జరిగెను.

మహాసభలో యింతటినుండి ప్రతిసంవత్సరము, సారస్వతనిలయవార్షిక సభలతోపాటు, కనుపర్తివారివంశములో నివారును, యీ గ్రామవాసియు, ప్రఖ్యాత ప్రబంధకవులును, కీర్తిశేషులును అగు శ్రీ కనుపర్తి అబ్బనామాత్యుని జయంతి ఉత్సవములు జరుపుటకు తీర్మానించబడెను. (ఒ. వి.)

మండపాక

తణుకు, మే 11:—

తణుకుతాలూకా మండపాకగ్రామ ఎయిడెడ్ యస్. జి. హిందూ ఎలిమెంటరీ స్కూలుయొక్క చతుర్థ వార్షికోత్సవము 11 వ తేదీని మండపాక నరసింహముగారి అధ్యక్షతను జరిగెను. పిల్లలకు అల్పాహారమైన పిమ్మట విద్యార్థులు కొన్ని నాటకభాగాలు ప్రదర్శించిరి. స్కూలుయొక్క అభివృద్ధిగూర్చి హెడ్మాష్టరు యస్. గౌరీపతిశాస్త్రి ఉపన్యసించిన వెనుక 1948-44 సం॥ స్కూలు తరపున పిల్లల తల్లిదండ్రుల సంఘము ఏర్పాటు చేయబడెను. దీనికి యం. లక్ష్మీపతి ప్రెసిడెంటుగాను, యస్. గౌరీపతిశాస్త్రి హెడ్మాష్టరు సెక్రటరీగాను ఎన్నుకొనబడిరి. (ఒ. వి.)

గొడవర్రు

మే 14:—శ్రీ॥ శ్రీ. పండితరాజ దంటు సుబ్బారావుగారి ప్రేలేపణమున ఈపురవాసులచే స్థాపింపబడిన సర్వతంత్ర స్వతంత్ర కళాశాలాంగమును గురుకులపు వార్షికోత్సవము జయప్రదముగా జరిగినది. శ్రీ జయంతి రామయోగిగారి యధ్యక్షతక్రింద తాడేపల్లి సాంబమూర్తిశాస్త్రిగారు, శ్రీ చుండూరి వెంకటరెడ్డిగారు శ్రీ ద్విపేదుల వెంకటశాస్త్రిగారు సుపన్యసించిరి. శ్రీ కాంచనపల్లి కనకాంబగారు ఆశీర్వచన పద్యములను జదివి పరీక్షలయం దుత్తీర్ణులైన విద్యార్థులకు 50 రూపాయల పుస్తకముల బహుమతిచేసిరి. శ్రీ నిమ్మగడ్డ నరసింహముగారు కార్యనివేదికను జదివిరి. శ్రీ ఆకెళ్ల అన్నపూర్ణమ్మగారు. 100-0-0 రూపాయలు విరాళి మొసంగిరి. (ఒ. వి.)

నంద్యాలలో కిరసనాయిలుకు ఇబ్బంది

నంద్యాల, మే 12:—

ఈపురమున కిరసనాయిల్ కై ప్రజలు మిక్కిలి యిబ్బందిబడుచున్నారు. ప్రతిరోజు కిరసనాయిల్ విక్రయించు అంగళ్ళవెంట ప్రజలు గుంపులుగాచేరి, కడకు కిరసనాయిల్ దొరకక నిరాశతో యింట్లకు దిరిగి వెళ్లి, మబ్బుటింట్లలో పలువురును కాపురము జేయవలసివచ్చుచున్నది. వైద్యసౌకర్యం పొందిన వర్తకులు కిరసనాయిలును డబ్బాలుగా విక్రయించుచుండిరనియు ఏ కొలదిపాటి పరిమాణంతో చిల్లర గా విక్రయించుచుండుటచే యిట్లుపౌరుల కిబ్బంది కలుగుచున్నదనియు, ఈ సమయమున అధికారులు వెంటనే చర్యగొని, రసాయనవిక్రయము సరిగట్టి వుచిత సరఫరామార్గముల నిర్ణయించవలసినదిగా పుర ప్రముఖుల అభిప్రాయపడుచున్నారు. (స్వ. వి.)

శ్రీ బాచన సుబ్బారావుగారి విడుదల అరెస్టు

ఒంగోలు బాంబుకేసు

(మా విలేఖరులవద్దనుండి)

తెనాలి, మే 14:—

ఆంధ్రరాష్ట్ర వైతుసంఘ ఏజంటుగా నున్న శ్రీ బాచన సుబ్బారావుగారిని నిన్నటి దినం తెనాలి డిప్యూటీకలెక్టరుగారు విడుదల గావించిరి. వెంటనే శ్రీ బాచన సుబ్బారావుగారిని తెనాలి టవున్ సబ్ స్పెక్టరు జె. కోటిలింగం నాయుడుగారు 129 వ సెక్షన్ ప్రకారం డిటెన్యూగా అరెస్టు గావించి తెనాలి సబుజైలునందుంచిరి.

శ్రీ కాకుమాను వెంకట్రామయ్యగారికి 1 సం॥ కఠిన శిక్ష

తెనాలితాలూకా మండూరు వాస్తవ్యులు శ్రీ కాకుమాను వెంకట్రామయ్యగారు చర్చిలో బొమ్మను తగులబెట్టినందులకును, కాంగ్రెసు ప్రచారము గావించినందులకును ఇండియా రక్షణచట్టం క్రింద స్పెషల్ మేజస్ట్రేటుగారు విచారించి 1 సం॥ కఠిన శిక్ష విధించిరి.

వీరవాసరంలో అరెస్టు

భీమవరం, మే 13:—

వీరవాసరం కౌపురస్తులు శ్రీ పెద్దాడ రామచంద్రరావుగారిని పోలీసువారు పొలమూరు గ్రామంలో అరెస్టుచేసి నిన్న భీమవరం తీసికొని వచ్చిరి. వారిపై డిటెన్యూ వారంటు పెండింగులో ఉన్నదని గత 7-8 మాసములనుంచి వారికొరకు పోలీసువారు వెదకుచున్నారని తెలియుచున్నది. (స్వ. వి.)

ఒంగోలు బాంబుకేసు

ఒంగోలు, మే 14:—

ఒంగోలు కోర్టువీధిలో జనవరి 27 తేదిన జరిగిన పేలుడు సంబంధములో ఒంగోలు పోలీసువారు జాయింటు మేజస్ట్రేటువారి కోర్టులో ఫిబ్రవరి 28 తేదీన (1) ముడివర్తి సత్యనారాయణ (చీమకుర్తి) 2) రావినూతల వెంకటేశ్వర్లు (పమిడిపాడు) (3) వేమూరి వెంకటసుబ్బయ్య (చీమకుర్తి) గార్లమీద చార్జిషీటు దాఖలు చేసియుండిరి.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ వారితరఫున 21 మంది సాక్షులు గల లిస్టు దాఖల్ చేయబడెను.

ఈ బాంబుకేసు పైలును విచారించుటకు గాను, ఒంగోలు సబ్ కలెక్టరుగారు, నర్సారావు పేట డిప్యూటీ కలెక్టరుగారికి, ట్రాన్స్ఫరుచేసిరి.

దొంగసారాయి కైపోలీసుదాడి-అరెస్టులు

తిరుపతి, మే 15:—

గత మంగళవారము కాళహస్తి సమీపమునున్న ఎట్టి మాలవాడయను గ్రామవాసులు అగ్రామంలో దొంగ సారాయికల్లు పట్టుకొనుటకు వచ్చుచున్న పోలీసువారిని ఎదిరించిరను వార్త వచ్చినది. అటుపిమ్మట పోలీసువారు వార్లకరి మి 18 గురిని అరెస్టుచేసిరి. పోలీసువారి రాకను మాచగనె వార్లు కల్లుకుండలను పగలగొట్టి వెళ్లిరి. కొందరి పోలీసువార్లకు గాయాలు తగిలెను. (స్వ. వి.)

నర్సాపురంలో స్త్రీ పునర్వివాహం

నర్సాపురం, మే 18:—

మద్రాసు కౌపురస్తులు యస్. కృష్ణశాస్త్రిగారి కుమారుడు సతనంజేరి కృష్ణకళ్యాణ రామనారాయణ శర్మశాస్త్రి (కోవిలంపూడి జమిందారు) గారికి రేలంగి కౌపురస్థులు మలెల వెంకన్నగారి కుమార్తె చి॥ సౌ॥ సీతా మహాలక్ష్మిని యిచ్చి నర్సాపురం విజ్ఞో హోములో శ్రీ కర్లపాటి సత్యనారాయణమూర్తి జమీందారు దంపతుల ఆధిపత్యమున శాస్త్రయుక్తముగా వివాహం జరిగెను. (స్వ. వి.)

11 వ ప్రకృతి శిబిరము

బెజవాడ, మే 15:—

బెజవాడలోని ఇండియన్ నేచరోప్యాథిక్ అసోసియేషన్ వారి యూజమాన్యమునయేటేట జరుగుచున్న 'ప్రకృతి శిబిరము' యీనెల 1 వ తేదీనుండి బందరు కాలువదరిని ఒక విశాలమగు మామిడితోటలో ప్రారంభించబడి నేటితో సమాప్తికి వచ్చినది. డాక్టరు పుచ్చా వెంకట్రామయ్యగారు వీరికు 'నేతోగ నుండి ప్రకృతివైద్యము, ప్రకృతిఆహారములను గూర్చి శిక్షణ నొసంగిరి. (స్వ. వి.)

నంద్యాలలో మశూచికము

నంద్యాల, మే 12:—

యీ పురమున ఏప్రిల్ 9 వ తేదీనుండి మశూచికము ప్రారంభమై దాదాపు 65 మందికు వ్యాధి సోకినట్లును, అందు 12 మంది మరణించినట్లును రిపోర్టు జేయబడినది. వ్యాధి నరికట్ట నుచిత చర్యలను పురపాలక సంఘాధికారులు జరుపుచున్నారు. యీ పురమున యిప్పటివరకు దాదాపు 9,000 మంది పౌరులకు టీకాలు వేయబడినవి. యీవ్యాధి నరికట్టు నుద్దేశముతో ఇటీవలి సినీమాలు కూడా మూసివేయబడినవి. (స్వ. వి.)

బుక్కపట్టణము ఖౌమవు పనులు

కొత్త చెరువువద్ద మరొక సెంటరు ఏర్పరుచుట ఉచితం

వెనుకొండ, మే 12:—

బుక్కపట్టణమువద్ద జరగనుండిన ఖౌమవు పనులను రిలీఫ్‌వర్కుగా మార్చినచో నెలకారవచ్చినది. ఇప్పుడు ప్రతిదినము దాదాపు 5000 మంది కూలీలు వచ్చుచున్నారు. వీరిలో స్త్రీలసంఖ్యయే ఎక్కువగా యున్నది. మగవారికి 1 శేరుజొన్నలు లేక సజ్జలు, మరియు 0-1-3 యిచ్చుచున్నారు. స్త్రీలకు ¾ శేరు జొన్నలు 0-1-3 నగదు కూలీయును, పిల్లలకు ½ శేరు గింజలు 0-0-9 యిచ్చుచున్నారు.

పిల్లవాండ్లకు పనిచేయుటకు శక్తి లేని వారికి ప్రభుత్వమువారు జొన్న, లేక సజ్జలను పిండిచేసి ముద్దలుగా చేయుచున్నారు.

బుక్కపట్టణమునకు, సుమారు 8, 10 మైళ్లనుండి కూలీలు వచ్చుచున్నారు. బుక్కపట్టణమునకు 8 మైళ్లదూరమునున్న కొత్తచెరువు ఫీర్కానుండియే చాలమంది వచ్చుచున్నారు. గనుక కొత్తచెరువునందు, మరియొక సెంటరు ప్రారంభించిన యెడల ఆక్కడకు సమీపమున, అనగా 4,5 వైళ్ల నుండి సుమారు 5000 మంది కూలీలు వచ్చుటకు అవకాశముండునని తలపబడుచున్నది. (స్వ. వి.)

వెనుకొండ కేసులు వైలం మార్పు

వెనుకొండ, మే 14:—

ఈ యూరి గగనమహల్ కేసు నందు విచారింపబడి ఛార్జిపెట్టబడిన రామచంద్రయ్య శేషశయనం, నారాయణరెడ్డి గార్లు సుమారు 7 నెలలుగా యీయూరి సబ్ జైలునందు యున్నారు. వీరిపై ఛార్జీ పెట్టబడి సుమారు 1 నెల ఐనది. ఫర్దర్ క్రాసు యింకను మొదలుపెట్టలేదు. కొత్తకోట ఫారెస్టు బంగళాకేసునందు ఛార్జీ పెట్టబడిన గంగిరెడ్డి మరి 10 మంది కూడా సుమారు 7 నెలలుగా యీ యూరిజైలునందు యున్నారు. వీరిడిఫెన్సుసాక్ష్యము యింకను మొదలుకాలేదు.

పై రెండుకేసులను ఆర్డినెన్సుక్రింద, స్పెషల్ మేజస్ట్రేటు హోదాలో ఈ డిండిక్ డి॥ క॥ నుండి శ్రీ వి. ఆర్. కృష్ణస్వామి అయ్యర్‌గారి పైలుకు మార్చివేసినారు. (స్వ. వి.)

ఆంధ్రాభ్యుదయరచయితలసభ

రాజమహేంద్రవరము, మే 15:—

నిన్న కాంగ్రెసు భవనములో శ్రీ శివరావుగారి అధ్యక్షతక్రింద ఆంధ్రాభ్యుదయ రచయితల సభ జరుపబడెను.

శ్రీ శివరావు, శివరామ్, మామిడి అప్పారావు, కామేశ్వరభట్టుగార్లు తమ తమ రచనలను చదివిరి. శ్రీ అయ్యగారి నరసింహారావుగారు సంఘ కార్యక్రమము, ఆశయాలు తెలియచేయుచు రాష్ట్ర ప్రణాళికను చదివి వినిపించిరి.

రాజమండ్రి కేంద్రముగా చేసికొని జిల్లా సంఘమును శీఘ్రముగా స్థాపింపవలెననియు, కొంతకాలము వరకు లిఖిత పత్రికను నడుపుటకు తీర్మానించబడెను. (స్వ. వి.)

కవిరాజు స్మారకనిధికి వసూళ్లు

తెనాలి, మే 14:—

కవిరాజు స్మారకసంఘము, స్మారక నిధి విషయమై వివిధగ్రామములలో సంచారము బయలుదేరి యీ దిశవ నుదహరించిన మొత్తములను- వసూలుచేసిరని కార్యదర్శి వ్రాయుచున్నారు.

బుర్రిపాలెం, రు. 676, అంగలకుదురు, 515, మూల్పూరు, 708, కూచిపూడి, 1251, 5, యితర మొత్తములు 3633, వెరసి 6783.

తాడేపల్లిగూడెంనుండి ధాన్యం రవాణా

తాడేపల్లిగూడెం, మే 12:—

ఆయా ప్రాంతములలోని ప్రజల పుపయోగము నిమిత్తము తాడేపల్లిగూడెం గ్రెయిన్ పర్చేజింగు ఆఫీసరు శ్రీ పి. యతిరాజులుగారు గత ఆదివారముతో అంతమధ్యేవారములో మద్రాసు, మలబారు, కొచ్చిన్, బళ్లారి, అనంతపురము, విశాఖపట్నం ప్రాంతములకు 4,623 టన్నుల బియ్యమును చపుకథరకుకొని రవాణా చేయించిరి. (స్వ. వి.)

నెల్లూరుజిల్లా జమీందారీరైతు సంఘము

నెల్లూరు, మే 13:—

పైసంఘపు క్రొత్తకార్యవర్గ ఎన్నికలలో శ్రీ బద్దెపూడి పేరారెడ్డిగారు అధ్యక్షులుగను, రావిపాటి మహానందచౌదరిగారు ప్రధాన కార్యదర్శిగను, మరి 13 గురిని కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ బులుసు బాలకృష్ణమూర్తి

అనకాపల్లి, మే 11:—

ఇటివలకు రాష్ట్రకాంగ్రెసు సంఘ సభ్యులుగా నుండిన శ్రీ బులుసు బాలకృష్ణమూర్తిగారు అకస్మాత్తుగా నిన్న రాత్రి మరణించిరి.

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

మెకన్సికో మేనేజరు, మద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకు బిల్లి పీరికి లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" హకీమ్ ఎం. ఏ. రజిక్, కరాచి. "అనేక వ్యాధిగ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణముగలిగినది" వైద్యపండిత ఎ. డి. శర్మ స్వాయత్తపరిచ్. "దీనికి పరిణామమందు లోకములో పోలలేదు." "హకీమ్ ఎ.ఎల్. ఖాన్ జమాగిర్ బాద్" ఆశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

గ్యారంటీ:

ఈ మందుచే మీకు గుణము గలుగనిచో మందు ధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసు చేయుచున్నారు.

నేను సివిల్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యుడనుగాను, చెడునడతలచే రాత్రులయందు యింద్రియ స్కలనమై తుచకు పుంస్త్వమునుకూడ పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు కలిగినది. నేను అతనికి నా దౌర్భాగ్యస్థితి పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, సేవించుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము కలిగింది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనుశక్తి కలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలుకొరకు నే నీప్రకటనచేస్తాను. పుంసత్వమును గోలుపోయి, వేలకొలది రూపాయలు ఖర్చుచేసి, గుణము పొందనివారీ ఔషధమును సేవించిన తప్పక గుణము కలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయ ఆర్డరులతో అడ్వాన్సు పంపవలెను. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

ప్రశంసాలేఖ

కర్నల్ బి. హెచ్. భార్గవ ఐ.ఎం.ఎస్. రాణాఘాట్, (ఆస్సాం).

యిట్లా వ్రాశారు:—

సంసారసుఖం అనుభవింపలేని వారికి నేను దీనిని శిఫారసు చేయుచున్నాను. ఈ ఔషధాలు మానవ శరీరంయొక్క నిర్జీవ స్థితిని అద్భుతంగా పనిచేయును. నేను యెన్నో విదేశ ఔషధాలను నా రోగులకు వాడాను. కాని ప్రయోజనం లేకపోయింది. నా కసలు ఇండియాలో తయారుచేయబడిన ఔషధాలపై నమ్మకమే లేదు. కాని ఈ మందులు మాత్రం నమ్మకం పుట్టించినవి.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/8/-

పైపూతకు ఉపయోగించు తైలము రు. 4/-

వివరములకు, Manager,

DARUL-SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA, N. W. R. PUNJAB.

దరుల్ - షాఫా గొలియాన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

కాగితము

మరల వార్తలలో ప్రధానమైనది

యుద్ధమునకు పూర్వము, హిందూదేశమునకు కాగితము మిక్కుటముగా దిగుమతి అగుచుండెను. ప్రస్తుతము దిగుమతికి ఓడలలో స్థలములేదు. కాబట్టి మనదేశము స్వశక్తి మీదనే ఆధారపడవలసియున్నది: స్వదేశ పరిశ్రమాభివృద్ధికి ఇది పెనుక ఉపయోగకారియేకాని ప్రస్తుతము మాత్ర మిదియొక పెద్ద సమస్యగా ఏర్పడుచున్నది.

సంరక్షణ కార్యములకు విపరీతముగా కాగితము కావలసియున్నది. కలకత్తామీదకు దాడివచ్చిన జపాను విమానములను విధ్వంసముచేసిన తోటాలలో కాగితమున్నది. రామేలును ఎడారినుండి తీవ్రముగ తరుమగొట్టుటకు ప్రేల్చిన గుండ్లలోకూడ కాగితమున్నది.

పరిపాలనా వ్యవహారములకుగాను ప్రభుత్వమునకు కాగితము కావలసియున్నది. ప్రభుత్వమువారును, ప్రభుత్వోద్యోగస్థులును ఎంత పొదుపుచేసినప్పటికిని, మనకు (అనగా ప్రజలకు) కాగితము అరుదగుట తప్పదు.

అందువలన మనదగ్గఱ ఉన్నకాగితమును మనము పదిలపఱుపవలెను. మనము ముఖ్యావసరములకు మాత్రమే కొద్దిగా కాగితమును వాడవలెను. మన ఘటులచేయనిచో బాధపడునది మనమే. ఈ దినమునుండియే ఈ పనిని ప్రారంభింతము.

ఇంతవఱకు ప్రభుత్వమువారు నిర్వర్తించినది ఏమనగా

1 గడచిన అంచనాలలో ప్రభుత్వము సివిల్ సిప్పాయిలకు అవసరములలో 5,000 లక్షల బరువుగల కాగితమునుత్పత్తిచేసినది.
2. అంతేకాకుండా వ్రాతకాగితము నెలవారీ 1008 టన్నులును, అట్టకాగితము నెలవారీ 1008 టన్నులును తయారుచేసినది.
3. ఎక్కువ కాగితమును ఎగుమతి చేయుటకు అవకాశము కల్పించుటకుగా, విదేశాలకు కానలసిన కాగితములతోపాటు రక్షణమును పొందుటకు తయారుచేసినది.

1 ఉత్తరములు తక్కువగ వ్రాయుదలచెను; కవరులమీద మరియైన కాగితపు మిక్కిలను అంటింపవలెను.
2. అంగళ్ళలో నవరులు కొన్నప్పుడు, కాగితములతో దానిచుట్టి ఇవ్వకపోయినను ఆ వస్తువులను పరిగ్రహింపవలెను.
3. వ్యాపారములో మనము వాడెడు బిల్లులు, పారములు మొదలగు కాగితముల పరిమాణమును తగ్గింపవలెను. ఈ కాగితముల తెలుపు రక్షణలను వ్రాయవలెను.
4. కొట్టి నవరణలు చేయవలసియుండినచో ఒక మాట పైవ్రాసిన ఉత్తరములను తిరిగి వ్రాయవలెను. ఒకమాటను కలుపుచే చేయవలెను. మీకు ఎవరికి ఉత్తరము వ్రాసినచో వారు ఆ సవరణలను అర్థము చేసికొనగలరు.

మనము విధిగా చేయవలసినది ఏమనగా...

C. P. U 195 TG.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్, నార్త్ బీచ్‌రోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురుశువాకం.

దక్షిణ యిండియాలోను బొంబాయిలోను అన్ని ముఖ్యమైనచోట్లను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొంది చందాచేయబడి యున్నూ చేయబడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము (26-3-48) రు. 27,41,390
రిజర్వు ఫండు (23-3-48) రు. 23,46,915
మొత్తం రాబడులు రు. 7 కోట్లకు పైగా

అన్నివిధములయిన బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

వివరములకు బ్యాంకు శాలూకు యే ఆఫీసునైనను వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాలఅయ్యర్,
సెక్రటరీ.

రూ. 1000 బహుమానము

బుతుస్రావం

మెన్సోలైఫ్ పిల్సు ఏ కారణంవల్ల యింతకాలం మయినా ఆగిపోయిన బుతుస్రావమునైనా ఒక్కటోజులో కలిగేటివి, నెలనెలకు ముట్లు అయ్యేటట్లు కుదర్చగలదు. వెల రు. 5-8-0. వి. పి. ఛార్జీ అదనం. మెన్సోలైఫ్ స్పెషల్: బాధ లేకుండా బుతుశూలలనును తరిగి సమకూర్చును. ఖరీదు రు. 12-4-0. 100% గ్యారంటీ.

జననిగ్రహం

రంపా: పిల్లలు పుట్టకుండా స్త్రీలకుండాలి సమర్థమైన, సురక్షితమైన మార్గం. కండోమ్‌లదాలా పూచీకత్తుకుండు. వెల రు. 3-4. శాశ్వతంగా పిల్లలు పుట్టకుండుటకు పూచీకత్తు మందు వెల రు. 7-4. లాభ గుణమియ్యలేదని తిరిగి పోస్టు తిరిగి పంపివేయుటకు గ్యారంటీ. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో వ్రాయాలి. 3 (2-79)

ఈ మందులలో చేర్చిన వి పనిచేయ్యలేదని బుజువుచేసినవారికి రు. 1000 లు బహుమతి.

KAVIRAJ L. SINGHA B. R. V. B. (A. P. M.) Gwalimandi, LAHORE.

జమీందార్ వెంకటరమణయ్య అండు సన్స్—మైలాపూరు, మద్రాసు.

సబ్ ఆఫీసు:-కుంభకోణం. (యస్. ఐ. రైల్వే.)

బ్రాంచీలు:- బొంబాయి, కలకత్తా, లక్నో, తిరువిసాపల్లి, బెంగుళూరు, విజయనగరం.